'ఆల్‌విటాల్'

నరమాంస పటుత్వము, కర్తవుపై శీర్ణశక్తి కలిగింది మాతనతేజస్సు నొసంగును.

220 మి. లీ. రూ 6-50 లు
450 మి. లీ. రూ 12-00 లు

అన్ని మందులషాపులలోను దొరకును కోరినవారికి కేటలాగు ఉచితం.

వి. యన్. ఫార్మా
రాయాజీపేట, నెల్లూరు

ఉదయభాను

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 19

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
11-5-74 శనివారం నుండి
మ్యాట్నీతో ప్రారంభం

THE CAT O' 9 TAILS
ది క్యాట్ ఓ
నైన్ టైల్స్

హిచ్‌కాక్ చిత్రమును మించిన బ్రహ్మాండ గూఢచిత్రం. కలర్.

జి. ప. వ్యవహారాలు

అవిశ్వాస వదంతులను నమ్మగలమా?

జిల్లా రాజకీయాల్లో ఇటీవల ఒకవదంతి వ్యాపించింది. జి. ప. చేర్మన్‌పైన అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించాలనే సంకల్పమో, ప్రయత్నమో ఏదోవుంది అనేది ఆ వదంతి. సంతకాలు సేకరిస్తున్నారని కూడా ఇంకోవైపు వుకారు. ఈ వదంతులు విన్నతర్వాత మొదటగా అనిపించింది– ఇది కేవలం బూకరింపు అని. ఎవరో తమాషాకో, వినోదానికో కల్పించి వదలి పెట్టిన వుకారనే అభిప్రాయంకూడా కలిగింది.

జి. వ. లో ఇప్పుడు క్రొత్త వైరుధ్య మేమీ వుత్పన్నం కాలేదు. బడ్జెటును ఓడ కొట్టిన తర్వాత, అనంవాళ్ళతో కలిసిన నల్లపరెడ్డివారి మూడోవర్గం పాత్రత్రయం

మా రాజకీయ పరిశీలకుడు

కావడం, కలిసినదానికిచెంపలేసుకోవడం, స్థాయిసంఘ సమావేశాల్లో మెగోరెవర్గంతో సుముఖంగా వ్యవహరించడం – ఇవన్నీ విన్నప్పుడు, అవిశ్వాస సంకల్పం నిరాధారమైనదనే నిర్ణయానికి రాకతప్పదు. అదీకాక, జి. వ. వుదంతం తర్వాత, అనంవాళ్ళు – మూడోవర్గంవారు కొన్ని విషయాల్లో పరస్పర విరుద్ధంగా వ్యవహరించడాన్నిబట్టికూడా ఇది నిరాధారమని దృఢంగా అనుకోక తప్పదు. జి. వ. పిలయిక తర్వాత, ఆ కలయిక తాత్కాలికమేనని రుజువుచేయడానికి సెంట్రలోద్యోగంమీద తానుచేసిన ప్రశ్నలను రాపూరు శాసనసభ్యుడు పత్రికలవారికి అందించాడు. ఆ తర్వాత మొన్న రాపూరు వి. డి. ఓ. బదలీకి సంబంధించి ఇరువర్గాలవారు విన్న వ్యయత్నాలు చేసుకున్నారు. జిల్లా రాజకీయాల్లో వర్గ వ్యవస్థీకరణలు పరామామూలయ్యాయనిపించింది. ఈ కారణాలనుబట్టి అవిశ్వాసతీర్మాన సంకల్పం ఒకటిన్నదంపై నమ్మడానికి వీలులేకుండా పోతున్నది.

నమ్మకుండా త్రోసిపారేద్దామా అంటే, ఎక్కడో ఏమూలో తొగలాండింది వున్న దేమోననే సందేహం పీడిస్తున్నది. ఇటువంటి ఆలోచనలున్నా, ప్రదారాలున్నా ఏది జన్మస్థానం రోజేనా అనే అనుమానం కలుగుతున్నది. మెగోరెపైన అసంతృప్తికి, ఆగ్రహానికి అనంవాళ్ళకు క్రొత్త ప్రత్యేక కారణాలున్నాయనుకున్నా; రోజువాళ్ళు మేగోరెపైన మళ్ళీ ధ్వజమెత్తడానికి ఆటువంటి ప్రత్యేక కారణాలేమీ కనపడడం లేదు. స్వీయ నాయకత్వాన్ని చెలామణి చేసుకోడానికి, ఏదోవిధంగా రాజకీయ అధికృతను పొందడానికి ఇటువంటి ప్రదారాయుధాలను ప్రయోగిస్తున్నారేమో తెలియదు. అవిశ్వాస తీర్మానం తేవాలంటే, అనంవాళ్ళ సహకారం కావాలి. ఒకవైపు వారితో మర్షణపడుతూ, ఇంకోవైపు సహకరించుకోవడమనేది అసంభవమైన విషయం. అదేకాదు; సింపిల్ మెజారిటీతో ఓడించడానికి, అవిశ్వాస తీర్మానం ఆమోదింపచేసుకోడానికి ఎంతో శేదావుంది. రెండవది చాల కష్టసాధ్యమైనపని. ఈ విషయం అనంవాళ్ళకు తెలియకుండా వుండదు. మరో ముఖ్యమైన సంగతి–అవిశ్వాస తీర్మానానంతరం ఎదుర్కోవలసిన సమస్యలు తేలికైనదిగా వుండవు; అవిశ్వాసంలోవుండే ఐక్యత, తర్వాత వుండే పిల్లేదు. విస్మరించడానికి వీల్లేని ఇంకొక విషయం– అవిశ్వాసం అంటే ముఖ్యమంత్రికి చెప్పకుండా జరగడానికిలేదు. తన స్థానాన్ని బాగ్రత్తగా స్థిరంచేసుకునే వ్యయత్నంలో అందరికీ అనుకూలంగా వున్నట్లు కనపడుతున్న ముఖ్యమంత్రి, ఇటువంటి ప్రయత్నాలకు ఆమోదం తెల్పుతాడని ఆశించడానికి వీల్లేదు. ఆఖరుగా ఆలోచించవలసిన విషయం– ఒక సంవత్సరం సంబడానికి ఎవరైనా ఇంత ప్రయాసపడి పూనుకుంటారా అనేది.

పరిస్థితులు అనూహితంగా త్రోసుకు వచ్చి, అనుకూలిస్తే గిస్తే తప్ప; ప్రస్తుతానికి వి. వ. లో అవిశ్వాస ప్రయత్నం వుండబోదనే అనుకోవాలి. అందుకే ఆ వదంతులను ఈ పరిశీలకుడు నమ్మలేక పోతున్నాడు.

• • •

అనంవాళ్ళు – నల్లపరెడ్డివారి మూడో వర్గం మధ్య ఘర్షణ రాపూరులోనే ప్రారంభమైంది. రాపూరు వి. డి. ఓ. ను అనంవర్గం బదలీ చేయించిందట. ఆ బదలీ కారణాలు మనకు తెలియవు; కాని ఎందువల్లనో ఆ వి. డి. ఓ. గారికి అంతమంది పేరు లేదు. ఆ బదలీని రద్దుచేయించడానికి శ్రీనివాసులురెడ్డి నాయకత్వాన ఒక రాయబార వర్గం ముఖ్యమంత్రి మీద వొత్తిడి తెచ్చినట్లుంది. కాని పూర్తిగా విఫలమైంది; ఆ వి. డి. ఓ. రాపూరు వదలిపెట్టక తప్పలేదు. అట్లనే

—కాలవ 9 వ పేజీలో

తీయనైన వార్త! తలపులూరించే వార్త!!

శుచికి, రుచికి, పరిశుభ్రతకు మారుపేరు!
మళ్ళీమళ్ళీ పిలిచే మిఠాయిలకు పెట్టిందిపేరు!!

పదేళ్లుగా మీ ఆదరాభిమానాలను చూరగొన్న
'హోటల్ మంజు'కు అనుబంధ సంస్థ

మంజు నేతి మిఠాయిలు

1974 మే 10 తేది, శుక్రవారం, మధ్యాహ్నం 1-28-1-32 గంటలమధ్య

నెల్లూరు- హోటల్ మంజు ఆవరణంలోని సుమనోజ నిలయంలో

★ ★ ★

మిఠాయి రాజ్యానికి మకుటంలేని రాజు శ్రీ జి. పుల్లారెడ్డి

(ప్రొప్రయిటర్, మెస్సర్స్ జి. పుల్లారెడ్డి నేతి మిఠాయిలు–హైదరాబాద్, కర్నూలు)

ప్రారంభోత్సవం జరిపెదరు.

*

స్వచ్ఛమైన నేతితో, నిపుణులైన వంటవాళ్ళచేత, ఇంటివంటను మరిపించే,

మిమ్ములను మురిపించే స్వచ్ఛమైన నేతి మిఠాయిలు 'మంజు'లోనే దొరుకుతాయి.

తయారీ బంగ్లాతోటలో- అమ్మకం మంజులో

పెళ్లిళ్లకు, పార్టీలకు మిఠాయిలు సరఫరాచేసే బాధ్యత
ఇక మాపై పెట్టండి; మీరు నిశ్చింతగా ఉండండి!

Wanted Sales & Service Representatives

Wanted young, dynamic, graduates to work as sales & service representatives. The selected candiates must have a flare to canvass and sell widely. Under graduates may also be preferred provided they are well experienced in the line Initial amoluments may be around Rs. 250/-. Attractive commission and bonus can be availed on efficient sales performance Higher start may be accepted in case of exceptionally talented persons. Intersted candidates please contact the undersigned between 9 to 10 A. M. Within a week from the date of this advertisement

A. Ranganatham,
Venkata Tirumala Finance Corporation,
Stonehousepet — NELLORE-2.



శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్సమేత ప్రతిష్ఠా మహోత్సవము

కాళయకాగొల్లు (కోవూరు తాలూకా)

శ్రీ ఆనందనామసంవత్సర జ్యేష్ఠ శుద్ధ పంచమి భానువారము 26-5-74 మొదలు జ్యేష్ఠ శుద్ధ దశమి గురువారం 30-5-74 వరకు కోవూరు తాలూకా కాళయకాగొల్లు గ్రామమున మాచే నిర్మించబడిన అలయమునందు వందాహ్నిక దీక్షతో సీతారామ ప్రతిష్ఠామహోత్సవము జరుగును.

30-5-74 గురువారం పగలు 12-52 మొదలు 1-04 గంటలలోగా

జనమడుగు శ్రీ హరేరామ సంకీర్తన సంఘ స్థాపకులు పరమహంస పరివ్రాజకాచార్యులు పూజ్యపాద శ్రీశ్రీశ్రీ నడ్లూరు భగవాన్

రామకృష్ణానంద స్వాములవారు

శ్రీరామ ప్రతిష్ఠ జరిపెదరు

పోతశిల శ్రీ పరమానందాశ్రమ స్థాపకులు
శ్రీ శ్రీ శ్రీ పరమానందగిరి స్వాములు
ఐదురోజులు కార్యక్రమాలలో పాల్గొందురు
ఇంకనూ ఆధ్యాత్మికోపన్యాసములు, సంకీర్తనలు, నాటక ప్రదర్శనలు, అన్నదానములు జరుగును.
భక్తులెల్లరు విచ్చేసి ఈ భగవత్కార్యమును జయప్రదము చేయవలసిందిగా ప్రార్థన.

నెల్లూరు కేశవరెడ్డి
సరోజనమ్మ

కళానమితి

(రిజిస్టర్డ్)
బుచ్చిరెడ్డిపాళెం (నెల్లూరుజిల్లా)

నాటక నాటికల పోటీలు

పై సమితి ఆధ్వర్యమున 26-5-74 నుండి 29-6-74 వరకు నాటిక, నాటక ఏకపాత్రాభినయముల పోటీలు నిర్వహింపబడును. పోటీలలోపాల్గొను సమాజము కార్యదర్శి నుండి దరఖాస్తు ఫారములను- పొంది తే 31-5-74ది లోగా పంపవలయును.

గెలుపొందిన ప్రదర్శనలకు బహుమతి వివరములు:-

నాటకము	ప్రథమ	రూ. 316-00లు
	ద్వితీయ	రూ. 216-00లు
నాటిక	ప్రథమ	రూ 216-00లు
	ద్వితీయ	రూ. 116-00లు

ఏకపాత్రాభినయములు:-

నాయిక, నాయకులకు వేర్వేరుగా ప్రథమ	రూ. 50-00లు
ద్వితీయ	రూ. 25-00లు

బంగారు ఆకర్షణమైన మెడ్డలు, కప్పులు ఇవ్వబడును.

ఇట్లు
డా॥ కావలి వెంకటరామయ్య
R.M.P. శ్రీ శ్రీనివాస క్లినిక్ (బాంబేరోడ్డు)

Sk. హుసేన్‌సాహెబ్
అధ్యక్షులు

జనోద్ధరణ

శ్రీ ఆనంద వైశాఖ బహుళ పంచమి
శుక్రవారం 10-5-74

విఫలం చేయాలి!

వైశ్యే కార్మికుల సమ్మె ఐదవ వారంలోనికి ప్రవేశించింది; గురువారంనాడు భారత్ బంద్ జరుగుతున్నది. సమ్మె కారణమేమో, దాని లక్ష్యమో అనే విచారం అనవసరం; సమ్మె అన్నప్పుడు మామూలు పరిస్థితులకు భంగం వాటిల్లడంసహజం. వైశ్యేసమ్మెకు సంబంధించి, ప్రభుత్వమే ముందు జాగ్రత్త చర్యగా కొన్ని వైద్య సంరక్షణ చేసింది; సమ్మెవల్ల కొన్ని అగిపోతాయనీ, సమస్త ఫలితం వైద్యానికి అరుపుగొడానికి దినండడంలేదు. ఉండ్యాలలో మాత్రం ఈ పరిస్థితి కొత్తగా ఏమీలేదు; వైద్యం లేకుండా చాలా ఎన్నోరోజులు గడిపారుగదా!

వైశ్యేసమ్మె అక్రమమైనదని చెబుగా చెప్పనవసరంలేదు. ఏ విధంగా చూచినా అది అక్రమమైనదే. అన్యాయమైనదే. వైశ్యే ఉద్యోగులందరి అత్యవసరాలు తీరాలు పాండేవాళ్ళు ప్రభుత్వోద్యోగుల్లోనే చాలమంది వున్నారు; ప్రభుత్వ రంగానికి అయిన ఖర్చులో సంఖ్య మరీమరీ ఎక్కువ. కార్మికుల బాధ్యతకు భయపడో, వైద్య సంక్షోభ దేశం పరిస్థితి అస్తవ్యస్తమవుతుందని అంతో ఇంతో నష్టపడ్డా వేతనాలు, సౌకర్యాలు పెంచడంతోనూ, ఈ సమ్మె చేసిన వుకు ముఖ్యకారణాలు పెంచడానికో, వైశ్యేసంఘం పిలుపు మేరకు పూర్తిగా బంద్ పాటించ

గుడ్లప్పగించి చూడడమేనా మనపని?

ఈ సంవత్సరంలోనేనా, రైల్వే సమ్మె రాష్ట్రాంతం అంతా ఒక కొలిక్కి వచ్చినట్లుంది. ఇందులో ఈ వైపున, ఆ వైపునా కూలబడి ప్రతాపమూర్తులుగా ఇద్దరు సిద్ధమైనారు—మిశ్రా, ఫర్నాండేజ్. ఈ ఇద్దరి ఒప్పులవల్ల, తప్పులవల్ల లాభనష్టాలను పొందేవారివైపునుంచి ఇంత వరకు లోనూ ప్రతినిధి ఒక్కడూ లేకుండెను. జయప్రకాశ్ నారాయణ నెంరోజుల క్రితమే ఒక పర్యాయం సూచించివుండెను—రైల్వే కార్మికుల కోర్కెలను సామరస్యంతో పరిష్కరించి, సమ్మె నివారణకై తన వల్ల సైనదేమైనావుంటే సంతోషంగా చేస్తానని! ఇప్పటికి నెంరోజులవరకు ఆయన ఆస్పత్రి

చుండి జగన్నాథం

లోగానీ, అందుకు సమీపాన గానీ సంపూర్ణంగా విశ్రాంతి తీసుకోక తప్పదని వైద్య శిఖామణులు శాసించారు. అందువలన, ఆ ప్రజల ప్రతినిధి అనిపించుకోగల పెద్దమనిషి (మధ్యవర్తి) మనకు కరువైనారు. ఎంతసేపటికీ సర్కార్ వహిన్యాస్తు కార్మిక యూనియన్ల వహిన్యాసులు మైదానంలోకి దిగి కుస్తీలు పడుతుంటే, మనం గుడ్లప్పగించి చూడడమే మిగిలిపోయినది.

మనం ఇంత నిస్సహాయులంగావడానికి కారణం? ఒకనాటికనాడు, ఆర్థికంగా పుష్టిని పొందిన కేంద్రప్రభుత్వం తన సేవకులకు జీతభత్యాలు నిర్ణయించింది. ధరల పెరుగుదలతోపాటు అవి పెరిగినవి. కాని, రాష్ట్ర ప్రభుత్వాల సేవకులకు తక్కువ జీతభత్యాలే. కారణం? ఎవరి స్తోమతనుబట్టి వారు జీతాలిస్తారట! అనగా కేంద్ర ఖజానా సొమ్ము కేంద్రప్రభుత్వానిదా? రాష్ట్రప్రభుత్వ ఖజానా సొమ్ము రాష్ట్రప్రభుత్వానిదా? ఈ రెండు ఖజానాల సొమ్ములు ప్రజలవని మరచిపోయినారు.

ప్రజలు పన్నులివ్వడం, వోట్లివ్వడం. అంతే సిద్ధాంతరీత్యా ప్రజలు ప్రతినిధులు శాసిస్తారు. ఆచరణలో ప్రభుత్వాల ఇష్టాయిష్టాలు చలామణి అవుతున్నవి.

ఈ ప్రజలు అనే శబ్దంలో ఒక చమత్కారం వున్నది. ప్రజాస్వామిక సోషలిస్టు రాజ్యంలో అందరికంటె అడుగున వున్న ప్రజల సౌకర్యాలు ప్రథమంగా చూస్తారు. పాశ్చాత్యదేశములలో, ప్రతి సీమలలో ఆ పనే జరుగుతున్నది. మన దేశంలో అది తలక్రిందులైనది.

ముందు సంపన్నుల పనులు జరిగిపోతావుంటవి. నినాదాలు మాత్రం కడుపునిండా సర్వసామాన్యులకు లభ్యమవుతావుంటవి. ఆ సంపన్నులలో డెబ్బ లాడి ఆదాయాలను పెంచుకోగలవారిది రాజ్యమై పోయింది. ఈ డెబ్బలాడేవారూ ఒక సంపన్న వర్గమైపోయినారు.

సర్వసామాన్యుల అభివృద్ధికోసం జరిగే కృషిలో ఈ సంపన్న వర్గం పాల్గొంటుందా? పాల్గొంటే, ప్లానింగ్ పత్రాలు దశ్యకు వచ్చినపుడు ఈ వర్గం బావుకు జనం—వీరిని నడిపించే పార్టీలు, పరిపాలించే పార్టీతో సహా—దేశాభివృద్ధిలో సర్వసామాన్యుల వృద్ధికై చేయవలసిన దానికి ప్రాధాన్యమిచ్చి, మిగిలిన దానిలో తమ కెంత వెంద వలెనో అంతే స్వీకరిస్తారు. దేశాభివృద్ధిలో భాగస్వాములైనందుకు పరమానంద భరితులవుతారు. ఐతే ఆ విధంగా జరగవలెననే సంకల్పం, వీరికిగానీ, సర్కార్‌వారికిగానీ ఏ కోశానా ఇంతవరకు ఏర్పడలేదు.

అందువలన, దేశం మూడు ముక్కలైనది — సర్వసామాన్య ప్రజ — సంపన్న సామాన్యవర్గం — ప్రభుత్వవర్గం. మొదటి వారికి దిక్కులేదు—ఎన్నికలైనా వారు విజ్ఞంభిస్తే విధ్వంసక కార్యక్రమం చెలరేగుతుంది. సర్కారీ సంపన్నులతో పోటీపడే సంపన్నులుకూడా అప్పుడప్పుడు కార్యక్రమాల అగ్గిలో ఆజ్యం పోసి ఆనందిస్తారు; మంటలు చల్లారగానే సంపన్నుల రెండు కక్షలు ఏకమై సర్వసామాన్యులను మభ్యపెట్టి యథాస్థానం చేరుస్తారు. రెండవ వారిదే ఎప్పుడు వెలిగే ప్రభ. రెండవవారు చెలరేగితే మూడవవర్గం ఏమిచేయలేదు; అడిగిందిచ్చే శక్తిలేదు—అడగవద్దని నచ్చచెప్పే శక్తిలేదు; దొరికినవరకు జపురుకునే జావకు వాసైన వీరు చెబితే వినేదెవరు? వినక, గొడవచేసే, ఆ అనర్థపు దుష్ఫలితాన్ని అనుభవించేది సర్వసామాన్య ప్రజలే గదా! ఇదంతా పోనీండి, పోరాడి తమ పరిస్థితులను మెరుగుచేసుకున్న సంపన్న సామాన్యవర్గం, ఒకవేళ రేపు సర్వసామాన్య ప్రజ విప్లవశక్తులమెత్తవలసివస్తే ఈ వర్గం ఆ ప్రజకు అండగా నిలుస్తుందా? ఏమో?

ఈ స్థితిలోవున్న మనకు గతి నిర్గతే. ఆశావేశం ఒకటే. ఎవరికైనా మంచిబుద్ధి పుట్టి, పార్లమెంటులోని అన్ని పార్టీల వారూ కలిసి కూర్చొని కార్మిక యూనియన్ల నాయకులతో సంప్రదించి పరిష్కారంచేస్తే మంచిదని సూచించి, అంగీకరింపజేస్తే, ఒక దారి దొరకవచ్చును.

అంతటి ప్రజాస్వామిక రాజ్యమైన ఇంగ్లండులో ఏమైనదో చూస్తిమిగదా! బొగ్గుగని పనివారలు లేవదీసిన సమస్య వల్లనే, నూతనంగా ఎన్నికలు జరిగి, ఒక ప్రభుత్వస్థానే మరొకటి వచ్చినా, సంకటం తీరక బాధపడే విషయం చూస్తున్నాం గదా!



వివాహమునకు—ముందు—వెనుక పోయిన యవ్వనమును తిరుగా పొందండి!

మీవ్యాధి ఏదైనను మిగులు వడమక్క పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వ్యసనత్వం, స్వప్నస్ఖలిత శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలనం మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైనతర్వాత నిరుత్సాహంకలుగుట యిటువంటి గుణములుగలవారు శృంగార రహస్యనిపుణులైన

డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట, (మదీనా వాచ్ కంపెని ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

ఈ శతాబ్దంలో జీవించిన కాళిదాసు—దేవతల ఆశీర్వచనాలు పొందిన అభిమాన పుత్రుడు

విశ్వకవి రవీంద్రుడు

—నెల్లూరు సభలో గోపాలరెడ్డి

విశ్వకవి రవీంద్రుణ్ణి గురించి సాధారణంగా అందరికీ తెలిసిన అన్ని సంగతులూ కాక, కొందరికే తెలిసిన కొన్ని సంగతులతో ఒక సమగ్రసుందరమైన రేఖాచిత్రం గీచారు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు—7 తేది వర్తమాన సమాజాధ్వర్యంలో టౌన్‌హాలు రీడింగ్‌రూంలో జరిగిన టాగూర్ జయంతి సభలో. కొందరికే—అంటే ముఖ్యంగా బెంగాలీయులకు, రవీంద్ర సాన్నిధ్య మహద్భాగ్యానికి నోచుకున్న శాంతినికేతన శిష్యకోటికి.

ఆ రేఖా చిత్రాన్ని దర్శించేముందు, అసలీ టాగూర్ జయంతినిగూర్చి రెండు మాటలు. ఇది వర్తమాన సమాజం సొంతంగా జరపుకుంటున్న జయంతి. అందువల్లనే సన్మానాలు సంతర్పణలు లేవు. కాలేజి విద్యార్థులకు రవీంద్ర వచ్చ వచనంలో పోటీలు నిర్వహించడం, గెలుపొందినవారికి బహుమతులివ్వడం, చిన్న సభపెట్టి రవీంద్రుడికి నివాళులు సమర్పించడం—అంతే! ఐతే ఆ బహుమతులుచూస్తే సాధారణంగా జరిగే సన్మానాలకంతకంటె తక్కువేమీకాదనిపిస్తుంది. వర్తమాన సమాజ పూర్వ కార్యదర్శి, అడ్వొకేట్ శ్రీ పి. వి. రమణారెడ్డి ప్రథమ బహుమతిగా ఒక స్వర్ణపతకం ఇస్తున్నారు. బంగారు ధర బంగారంగావున్న ఈ రోజుల్లో ఆ బహుమతి నూటపదార్ల సన్మానం కంటే పాతిక రూపాయలు ఎక్కువే అవుతుంది. ఈసారి ప్రథమ బహుమతి సర్వోదయ విద్యార్థిని కుమారి ఆషావేగం గెల్చుకుంది. అడ్వొకేట్ శ్రీ ఎం. మల్లికార్జునరావు పుస్తకాల ద్వితీయ బహుమతి సర్వోదయ విద్యార్థి పి. వి. రమణీధరకు, శ్రీ ఎం. చావేశ్వరరావు మూడవ బహుమతి బి. ఈశ్వరరావుకు, శ్రీ సి. పెంచలయ్య నాల్గవ బహుమతి పి. వి. రత్నంకు వచ్చాయి. ఇవిగాక బి. ఓ. టి. ఏజెంటు శ్రీ కె. కె. రామానుజాచార్య ఆరు ప్రత్యేక బహుమతులిచ్చారు.

—అవీ బహుమతుల వివరాలు. ఇక సభావిశేషాల్లోకి పోదాం. శ్రీ గుర్రం సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షించి టాగూర్, బాపూజీ, అరవిందులు బ్రహ్మ విష్ణు మహేశ్వర సములని అన్నారు; రవీంద్రుడు పొయెట్, ఫిలాసఫర్, ప్రాఫెట్ అన్నారు.

'నా జీవితంలో ఎన్నో పదవులు చేశాను. ముఖ్యమంత్రినయ్యాను, కేంద్ర మంత్రినయ్యాను, గవర్నరయ్యాను. వాటి వాటన్నిటికంటె శాంతినికేతనంలో గురుదేవుల సన్నిధిలో విద్యార్థిగా గడిపిన మూడేళ్ళు నా జీవితంలో గొప్పవి. అదే నన్ను విశేషంగా ప్రభావితంచేసిన కాలం'—అన్నారు గోపాలరెడ్డిగారు. ఆయన ఎందరు నోబుల్ కాలేజిలో చదువుతుండగా, ఆయన అన్న స్వర్గీయ చంద్రశేఖరరెడ్డిగారు తీసుకెళ్ళి శాంతినికేతనంలో చేర్పించారట అది 1924 జులైలో. అప్పటికి గోపాలరెడ్డి వయస్సు 17 ఏళ్ళు. 1927 మే వరకు ఆయన శాంతినికేతనంలో గురుదేవుల శిష్యుడుగా గడిపారు. 'ఆనాటినుంచి నేటిదాకా నేను రవీంద్రుని స్మరించని రోజంటూ లేదు' అన్నారాయన.

ఆ చిన్న ఉపోద్ఘాతంతో గురుదేవుని [illegible] ప్రతిభాసమన్విత చిత్రణ చేశారు గోపాలరెడ్డిగారు. 'ఏ దేశమేగినా, ఎందుకాలిడినా' అన్నట్టు సామాన్యమైన గౌరవ సన్మానాల నందుకున్న విశ్వకవి టాగూర్. ఆయనసాహిత్యం ప్రపంచంలోని సభ్య భాషలన్నిటిలోనికీ అనువదితమైనాయి. 1924 లో గోపాలరెడ్డిగారు శాంతినికేతనం వెళ్ళినప్పుడు, అప్పటికే జర్మనీదాకాలో రవీంద్ర సాహిత్యం 20 లక్షల ప్రతులమ్ముడు పోయాయని చెప్పారట! రవీంద్ర శతజయంతి సందర్భంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం రవీంద్ర సాహిత్యాన్ని 16 సంపుటాలుగా లక్ష



ప్రతులు అచ్చువేయించింది, మొత్తం రూ 75 లక్షలు అమ్మితే నిముషాలమీద అమ్ముడుపోయాయట సిఫారసులమీదగాని కాపీలు దొరకలేదట ఐతే ఆ పథకంలో ప్రభుత్వానికి 8 లక్షలు నష్టం వచ్చిందట! పోతే ప్రతిఏడూ శాంతినికేతనానికి రవీంద్ర సాహిత్యంమీద 60, 70 వేల దాకా రాయల్టీ వస్తుందట.

రవీంద్రుని జీవితం చూస్తుంటే అంతటి విశ్వఖ్యాతి సాధించడం ఏ వ్యక్తికైనా సాధ్యమా అనిపిస్తుంది. మరణించిన తర్వాత ఖ్యాతిగాంచడంవేరు, జీవితకాలంలోనే ప్రఖ్యాతి పొందడంవేరు. రవీంద్రుడు రెండవకోవకు చెందిన మహానుభావుడు. ఆయన విదేశాల్లో వ్యక్తా రాజలాంఛనాల్తో సత్కరింపబడ్డారు. కవి పండితులు, సాహిత్య ప్రముఖుల సన్మానాలే కాదు; ఆయా దేశాల పాలనాధికారులే ఆయనను ప్రభుత్వ అతిథిగా స్వీకరించి సన్మానించేవారు.

రవీంద్రఖ్యాతికి మరొక నిదర్శనం—రెండు దేశాలకు ఆయన రచనలు జాతీయ గీతాలు కావడం. మనకు 'జనగణమన', బంగ్లాదేశ్‌కు 'సోనార్ బంగ్లా'—రెండూ రవీంద్రగీతికలే! ఒక కవి వ్రాసిన గీతాలు రెండు దేశాలకు జాతీయ గీతాలు కావడం ప్రపంచ చరిత్రలోలేదు! బంగ్లాదేశ్‌లో రవీంద్రుని పద్యాలు, సంగీతం ప్రాశస్త్యంగా వున్నాయి. దేశ, మత, కాలాతీతమైంది ఆయన సాహిత్యం. ఆయన అన్ని జాతు

—కొరవ 11వ పేజీలో

బుచ్చిరెడ్డిపాళెం గ్రామ పంచాయతి

ప్రకటన

బుచ్చిరెడ్డిపాళెం గ్రామ పంచాయతీవారు ఈ క్రింది సూచహరించబడిన పనులు చేయుటకు రిజిష్టర్డు కంట్రాక్టువారల వద్దనుండి మరియు వస్తువుల సరఫరాకు తే 22-5-74ది సాయంకాలము 4-00 గంటలలోగా సీలు టెండర్లు తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళల యందు అడిగి తెలిసికొనవచ్చును.

వరుస నెంబరు	వివరము	ఎస్టిమేటు మొత్తము	చెల్లింపవలసిన ధరావత్తు
1.	1974-75 సంవత్సరమునకు కావలసిన పబ్లిక్ హెల్తు సామానులు సప్లయిచేయుట	—	రు. 25-00
2.	1974-75 సంవత్సరమునకు బ్లీచింగు మరియు, వాటరు సప్లయి విభాగములు సప్లయి చేయుట	—	రు. 25-00
3.	1974-75 సంవత్సరమునకు కావలసిన లైటింగు విభాగములు ట్యూబ్స్, బల్బులు, ట్యూబ్‌లైట్లు హోల్డర్లు, చౌకులు, స్టార్టర్లు వగైరాలుసప్లయి చేయుట	—	రు. 25-00
4.	1974-75 సంవత్సరమునకు స్టేషనరి సామానులు సప్లయి చేయుట	—	రు. 25-00
5.	6వ వార్డులో షేక్ మస్తాన్ సాహెబు ఇంటి వద్దనుండి పాపడల కాలువలోనికి డ్రెయిను నిర్మాణము	రు. 7500/-	రు. 375-00
6.	6వ వార్డు మసీదువద్ద రోడ్డుకు పక్కమర కలుమెంటు	రు. 2300/-	రు. 115-00
7.	6వ వార్డు గాంధీనగరులో వాటరు సప్లయి పైపులైను వేయుట	రు. 5000-00	రు. 250-00
8.	6వ వార్డు విద్యానగరంలో వాటరు సప్లయి పైపులైను వేయుట	రు. 2400-00	రు. 120-00
9.	పంచాయితి ట్రాక్టరు ట్రెయిలరుకు బాడీ నిర్మాణము	—	రు. 25-00
10.	పంచాయితి పార్కుకు ముళ్ళకంచె బిగించుట	—	రు. 25-00
11.	పంచాయతి పార్కులో ఆర్. సి. సి. బెంచీలు పది సప్లయి చేయుట	—	రు. 25-00

పి. రాధాకృష్ణమూర్తి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
బుచ్చిరెడ్డిపాళెం పంచాయితి

నెల్లూరు నలుచెరగుల్లో
విశ్వకుడు

రైళ్లు నాలుగే - సమ్మెలేదు!

రైల్వేస్టేషను నిర్మానుష్యంగా, నిరామయంగా, ఎడారిసాదృశ్యంగా, సీటిగా ఉంది. నాలుగే నాలుగురైళ్ళు నడుస్తున్నాయి. హౌరా మెయిలు, జి. టి., తిరుమల ఎక్స్‌ప్రెస్సు, 19 తేది నుండి ఢిల్లీ జనతా మిణుగురులింగుమంటూ వస్తున్నాయి, పోతున్నాయి. వాటి రాకపోకలు బ్రహ్మదేవుడిక్కూడుగదా, సాక్షాత్తూ ఆ రైల్వే అమాత్యశేఖరులకైనా అంతుబట్టనట్టున్నాయి! ఒక్కోరైలు 20, 24 గంటలాలస్యంగా వస్తూంది. నిన్న ఉదయం 6 గంటలకు రావల్సినరైలు తంచనుగా ఈరోజు ఉదయం 6 గంటలకు దిగడమూ జరుగుతోంది. ఐనా ఎవరికీ ఇబ్బంది కల్గడంలేదు. ఎక్కేవాళ్ళు, దిగేవాళ్ళు వుంటేకదా ఆలస్యమెంతన్నది ముఖ్యం? గూడ్సు రైళ్ళు మాత్రం అప్పుడప్పుడూ కూతవేస్తున్నాయి, కానీ అవీ ఖాళీ పెట్టెలుగానే వస్తున్నాయి.

హైదరాబాదుఎక్స్‌ప్రెస్సు ముఖంచూచి వారం రోజులైంది. ఈరోజు (10 తేది) హైదరాబాదుకొక స్పెషల్ ట్రెయిను వేశారు. అదీ వంతగే! అంతకంటే మరి రెండు ఆర్. టి. సి. బస్సులదనంగా వేసినా కాగుల్లు హైదరాబాదుకు బస్సు టికెట్టు కావాలంటే మూడురోజులు ముందు రిజర్వు చేసుకోవల్సివస్తుంది.

వన నెల్లూరు రైల్వే వాళ్ళు చాలా బుద్ధిమతుల్లా వున్నారు - ఒక్కరూ సమ్మెలో పాల్గొనడం లేదట 'ఏడ్చేదాని మొగుడొస్తే నా మొగుడూ రాకపోతాడా' అని ధీమాగా వేచిచూస్తున్నారట! విజయవాడలో మాత్రం సమ్మె వేడి కాస్త ఎక్కువగానే వున్నట్లుంది. లోకోషెడ్డులో దాదాపు 95 శాతం ఉద్యోగులు సమ్మె చేస్తున్నారట. అక్కడ కొందర్ని అరెస్టు చేయడం, దాని మీద నెల్లూర్లో మార్క్సిస్టుల ఊరేగింపులు, నినాదాలు వగైరాలు జరిగాయి. ఇప్పటికి తే నంగతులు.

మునిసిపాలిటీ ముండ మోసింది!

వర్షరుతువైనవరాకే; కాని అంతకంటే తెలికపలం చాలదు. మోకాటిలోతుగుంటల రోడ్లల్లో అతలకుతలమవుతూ, వాళ్ళ వాహనాలను హూనంచేసుకుంటూ రోజులు కారు. వీళ్ళూ వాళ్ళు ప్రయాణించే పరిస్థితుల్లో తిట్లుకాక విమర్శలెట్టా వస్తాయి? పొగతోట, బృందావనం, వేమ్సుగార్డెన ఒక్క చోటనే; మునిసిపల్ రోడ్లను, వీధులను దేనినైనా చూడండి, వాళ్ళ తగలక పోతుంది! ముండ మోయకుంటే ఇంత దుస్థితిపాలవుతాయా? ఇంత అసుందరగా తయారవుతాయా? డ్రెయినేజి సను మెరుగు లేకున్నా మీసాలకుసంపంగినూనెలంటారు; గుంటలు పూడ్చేదానికి మట్టికి గతిలేదుకాని, స్వతంత్రపార్కు ముందు కాంక్రీటురోడ్డు నిర్మించారు. మరీ సిగ్గు శరము లేనట్లుగా తయారైంది మునిసిపల్ పరిపాలన!

బాబూ! చూచారా?

డి. ఆర్. ఓ. బాబుగారూ! ఆత్మకూరు బస్‌స్టాండునుండి వేమ్సుగార్డెన్‌కు వచ్చే రోడ్డును చూడమని మీకు రెండువారాల క్రితం విజ్ఞప్తి చేశాము. చూచారా? గూడకుంటే కాస్త సందుచేసుకొని, ఆరోడ్డేకాదు, ముఖ్యమైన ఇతర రోడ్లనుకూడా చూడండి; చేయగలిగింది చేయండి!

సహకారసంస్థలు అధికార్ల స్వాధీనం

బోర్డుల పదవీకాలం పూర్తయి, పొడిగింపు గడువుకూడా తీరిపోయినకారణంగా కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు, జిల్లా మార్కెటింగ్ సొసైటీ, సెంట్రల్ కన్జూమర్స్‌స్టోర్సు-ఈ మూడూ అధికార్లపాలన క్రిందకు వచ్చాయి. సెంట్రల్‌బ్యాంకు పర్సన్-ఇన్-చార్జిగా జిల్లా సహకార శాఖాధికారి శ్రీ స్వామి; మార్కెటింగ్ సొసైటీ, కన్జూమర్స్ స్టోర్సుకిల్లా రెవిన్యూ అధికారి శ్రీ వి. సాయి రావు బాధ్యతలో పనిచేస్తాయి

ఈ మూడు సంస్థలు యిప్పటికి కాంగ్రెసువారి ఆధీనంలో వుంటున్నాయి. తాత్కాలికంగానైనా అవి వారిస్వాధీనం తప్పినందుకు కొందరు సంతోషిస్తున్నారు. అది సహజమేననుకోండి. అసలీ సహకార సంఘాలు రాజకీయకక్షల చేతుల్లో పడి స్వార్థపూరిత సంఘాలైపోతున్నాయి, వారి జేబు సంస్థలైపోతున్నాయి; ఎవరు అధికారంలోవుంటే వారికి ఊడిగం చేస్తున్నాయి. వారు తమ స్వీయ ప్రాబల్యంకోసం ఉపయోగించుకుంటున్నారు; వాడుకుంటున్నారు. అందులో అనుభవాలెక్కువవారు. మరొకరు తక్కువవారు. అందరూ అందరే - స్వాములు!

సెంట్రల్ బ్యాంకు స్థితిగతుల్ని శ్రీ స్వామిని అడిగాము. అంతకు క్రితం రెండేళ్ళకంటే గత సంవత్సరం మేలట; గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం మెరుగట. 'సి' నుండి 'బి'కి ప్రమోషన పొందడానికి ఇక రెండేళ్ళుపట్టవచ్చునన్నారు ఆయన.

పబ్లిక్ ప్రాసిక్యూటర్

నెల్లూరు పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా శ్రీ సి రామకృష్ణను నియమిస్తూ జారీచేసిన ఉత్తరువు అమలు జరగకుండా నిలపబడింది. కొత్త పి.పి మే 10 తేది బాధ్యతలు తీసుకోవలసి వుంది. ప్రస్తుతానికి పాత పి. పి. కొండా రామచంద్రారెడ్డిగారే కొనసాగుతారు

ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వాలు ఈ మాత్రం గుర్తించగలిగితే మనదేశం ఇట్లా వుండదు!

పెంచలుకోన అపశృతి

ఈ సంవత్సరం పెంచలకోన తిరునాళ్ళకు వచ్చిన జనాన్ని చూస్తే, నెల ఈనినట్లు వుండి. గతమేసిన రెండు లక్షల మందైనా చూచి వుంటారు. ఈ సంవత్సరం తిండి, నీరుకు ఇబ్బందిపడిన వారే వుండరు. ఐదారు హోటళ్ళు పెట్టారు; ట్యాంకర్ల, ట్రాక్టర్లు పెట్టి గోనుపల్లి నుండి నీరు తెప్పించి అప్పటి కాశలను నింపారు. అందువల్ల ప్రజలకు నీటికొరతే తెలియలేదు.

ఒక అపశృతి; దుస్సంఘటన: 4 తేది తెల్లవారుఝామున వూరేగింపు పూర్తయి, ఆలయం సమీపానికి వచ్చేసరికి, దేవాలయం ముందున్న పందిరి తగులబడింది. ఆ తొక్కిడిలో జనం కాళ్ళక్రిందపడి ఒక పదేళ్ళ బాలిక మరణించింది. ఆ అమ్మాయిని కడవటిల్లా అలు మరో ఆరుమంది గాయపడి, కోలుకున్నారు. పందిరి మంటలను అప్పుడే ఆర్పివేశారు. ఆ అగ్ని ప్రమాదానికి కారణమేమో తెలియలేదు. ఆకాశవుస్వపడి కాలిందంటారు; షార్టుసర్క్యూట్ కారణంగా వుండవచ్చునంటారు. సమయానికి జనం మట్టుమట్టి అర్పకంటే, పెద్దనష్టమే జరిగేది.

దొమ్మరమొకలు, పూజారులు ఈ సంవత్సరం ఏర్పాట్లు కట్టుదిట్టంగానేకాదు; కడురమ్యంగా కూడా వుండినాయి. అంత శ్రమపడి విపుల ఏర్పాట్లుచేసిన చైర్మన నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డిని, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సిరివురం చంద్రహాసను అభినందించడం లాంఛనమౌతుందేమోకాని, దానికి వారు అర్హులని చెప్పాలి.

నరసింహులు కొండకూడా....

పెంచలు, నరసింహులు అన్నదమ్ములట. పెద్ద ఎవరో, చిన్న ఎవరో తెలియదు శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామివారి తిరునాళ్ళ పెంచలకోనవలె అవశృతులేకుండా అనార్భవంగా జరిగిపోయింది. కూచిపూడి నృత్యనాటిక 'శ్రీకృష్ణ పారిజాతం' ప్రదర్శన ఈసారి ఒక పెద్ద ప్రత్యేక ఆకర్షణ, వేడుక. నడపవచ్చిన దాక్టర్లు సంఘాలుద్చినా, ధర్మకర్తలసంఘా

—కొరవ 9వ పేజీలో

సూళ్ళూరుపేట గ్రామ పంచాయతి

రీ టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, సూళ్ళూరుపేట గ్రామ పంచాయతికి ఈ క్రింది తెలిపిన పనులు చేయుటకు 24-5-74 తేది శుక్రవారము మధ్యాహ్నం 3 గం॥ వరకు టెండర్లు స్వీకరింపబడి అదేరోజు హాజరైన టెండరుదారుల ఎదుట 3-30 గం॥కు పరిశీలింపబడును.

నెం	పని వివరము	ఎస్టిమేటు	ధరావత్తు
1)	కాలూకాఫీసు నుండి స్టేట్‌బ్యాంక్ వరకు తారురోడ్డు వేయుట	రు 16,000/–	రు. 800-00
2)	జి.యన్.టి. రోడ్డునుండి డా॥రామమూర్తి డిస్పెన్సరీ వరకు తారురోడ్డు వేయుట	9,000/–	450-00
3)	పీర్లచావడి నుండి వెంకటేశ్వరాలయం వరకు తారురోడ్డు వేయుట	7,500/–	375-00
4)	జి.యన్.టి. రోడ్డు నుండి సూళ్ళూరుపేట హరిజనవాడ వరకు తారురోడ్డు వేయుట	17,500/–	875-00
5)	మల్లి జోలమ్మ యింటినుండి రైల్వేగేటు వరకు సిమెంటురోడ్డు వేయుట	10,000/–	500-00
6)	సూళ్ళూరుపేట పంచాయతిలో కుక్కలను పట్టి నిర్మూలించుట (కుక్క 1-కి రేటు తెలుపవలెను. *		25-00

ప్రతి టెండరుదారుడు సరియైన ధరావత్తు కట్టిన రసీదును జతపరచి టెండరు ఇవ్వవలయును. పై టెండర్లు కార్యనిర్వహణాధికారి గారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని గ్రామపంచాయతి కార్యాలయములో స్వీకరింపబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొన వచ్చును.

జె. జయగోపాల్
కార్యనిర్వహణాధికారి
సూళ్ళూరుపేట గ్రామపంచాయతి.



నెల్లూరు వి. ఆర్. కళ్యాశాల వార్షికోత్సవానికి విచ్చేసిన విద్యామంత్రి మండలి వెంకటకృష్ణారావు. చిత్రంలో ముందువరుస – మంత్రి, ప్రిన్సిపాల్ అహమ్మద్‌భాషా, జి ప చేర్మన గోపాలకృష్ణారెడ్డి; వెనుకవరుస – రేబాల దశరథరామిరెడ్డి, కరెస్పాండెంటు ఓబయ్య, గునుపాటి రామచంద్రారెడ్డి.

రెండు కాలేజీల్లో విద్యామంత్రి

'ఎర్ర త్రికోణం' దండయాత్ర కాలేజీల్లోకూడా సాగాలట!

మంత్రిగారంటే ఎంతడాబుగావుండాలి, ఎంత దర్పంగా వుండాలి, ఎంత దర్జాగా వుండాలి! నాడు కదిలితే తేరు కదిలినట్లు, ఊరు పూరే కదిలినట్లు–ఆటూఇటూ జనం ప్రవహించాలికదా? దార్లు ఎడా పెడా తెలిపి చేసట్లు దారలు తీరాలికదా? పూలమాలలు కుంభవృష్టిగా వర్షించాలికదా? విందు వినోదాలు, స్వాగత సన్మానాలు ఊపిరి తిరగనివ్వకుండా వుండాలికదా? పెట్టివగైరా 'మోటిప్'తో ఆకాశం బిల్లులు పడాలికదా? పాతకాలపు చిన్నసైజు పాదుషా నడచాగా షికారొచ్చినట్లు వాలి కదా? అట్లా వుంటేనే, వచ్చినవాడు ఈ సోషలిస్టు రాజ్యంలో మంత్రివుంగవుడని పించుకుంటాడు. అవన్నీ లేకుండా, సాదాలోకల్‌ఫోయని సాదామనిషిగా, సామాన్యుడుగా, అడచేతులు దొక్కావేసుకొని, పూలమాలలు వెయ్యబోతే వద్దువద్దనే వ్యక్తిని మంత్రిఅని పొరపాటునైనాఅనుకోగలమా?

మన విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అటువంటి మంత్రి. మంత్రిత్వపు ఆర్భాటాలు, ఆడంబరాలు ఆయనకు పొత్తూగిట్టలేదు. దశాబ్దాలు, గతవిడలు ఎన్నైనంత ఎక్కువగా లాంగరాను అనే 'సాదా మంత్రి'లా కనిపిస్తాడాయన. ఆయనెలాగూ పూలమాలలు వగైరాలు గిట్టించడు గనుక, కనీసం ఆయన కారు మెడలోనైనా ఒక్క దండవేసి తరించి పోదామని తహతహలాడే జనాన్నికూడా నివారిస్తాడు.

ఆ 'సాదా మంత్రి' మొన్న 4 తేది నెల్లూరు వచ్చి, వి. ఆర్. కళ్ళు, సర్వోదయ కాలేజిలు సందర్శించి, మంచిమాటలు పరామర్శించి, మన విద్యావిధానాన్ని కాస్త విమర్శించి వెళ్ళారు. 'సర్వోదయ'లకు మరొక మూడేళ్ళదాకా ప్రభుత్వంతో అర్థీలావాదేవీలుండడాని కవకాశంలేదు; కాని ఎందుకైనా మంచిదని మంత్రిగార్ని పిల్చి, ఒక సభ పెట్టించి, నాలుగు ఉపన్యాసాలు వినిపించి సాగనంపారు.

'సర్వోదయ' సభకు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షించి, విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు వగైరా ప్రభుత్వసహాయం జిల ప్రాతిపదికమీద కాకుండా, ఆర్థికంగా వెనుకబడినవారందరికీ, అన్ని కులాలవారికీ, ఇచ్చేటట్టు చూడాలని సూచించారు. శ్రీ ఆర్. యల్. రెడ్డి కాలేజి ప్రభుత్వం

—కొరవ 9వ పేజీలో

For Your Requirements of

POWER CAPACITORS

Please contact:

WEBER ELECTRIC
(P) LTD.,

SHOW ROOM:
(opp. District Court)
AUROBINDO NAGAR,
NELLORE-3.

Also available:
'SAPTRO'- Petrol Saver·
'AUTODIP'- Automatic Head Light Dipper·

మంజు మిఠాయిశాలు

ప్రారంభోత్సవ అనుబంధం
10—5—1974 శుక్రవారం

మళ్లీ ఎన్నాళ్లకు నెల్లూరులో స్వచ్ఛమైన నేతి మిఠాయిలు!



మంజు జనకుడు స్వర్గీయ చిన్నారెడ్డి

దాదాపు అర్ధశతాబ్దం క్రితం — మొల గొలుసులు లేకాదు, మంచి మిఠాయిలకు నెల్లూరు పెట్టింది పేరు! చిన్నబజార్లో 'కిసన్ సింగు అంగడి' అని వుండేది. అంగడి చిన్నదే; కాని పేరు ప్రఖ్యాతులు పెద్దవి! ఎక్కడెక్కడినుండో వచ్చేవాళ్లు కిసన్‌సింగు మిఠాయికోసం. తిరుణాలలాగా వుండేదా అంగడి! ఆదారంట వెళ్లేవాళ్లు, స్వచ్ఛమైన వెన్నకాచిన నెయ్యివాసన ముమ్మురం లాగేది; రకరకాల ఫలహారాలు నోరూరించేవి; కవ్వించేవి; మళ్లీమళ్లీ పిల్చేవి! అటువంటి కిసన్‌సింగు ప్రత్యేకత. దానిఖ్యాతి ఎంతగా ఎగప్రాకిందంటే, ఆధునికాంధ్ర సాహిత్యంలో చిరస్థాయిగా నిల్చిపోగల్గిన స్థానాన్ని అది పొందింది. 'ఫిడేలురాగాల డజన్'లో పఠాభి ఇలా అంటాడు—

"కిసన్ సింగంగడిలో నమ్మేబడు
తీయాంది పొట్లాలంటోలు..."

మిగతాది అప్రస్తుతమనుకోండి. కిసన్ సింగంగడి కాలగర్భంలో కలిసిపోయినా దాని వైఖ్యాతికి అక్షరరూపం ఏర్పడింది 'ఫిడేలురాగాలడజన్' ద్వారా!

తర్వాత ఎన్నో మిఠాయి అంగళ్ళు వచ్చాయి, వస్తున్నాయి. కాని ఏది 'కిసన్ సింగు'కు దీటు కావడంలేదు; ఆ లోటును పూరించలేదు.



ప్రారంభకులు—
నేతిమిఠాయిల నేత
శ్రీ జి. పుల్లారెడ్డి

ఇన్నాళ్ళకు 'మంజు' సోదరులు— రమణారెడ్డి, కృష్ణారెడ్డి — ఈ మిఠాయి రంగంలో దిగి, 'కిసన్‌సింగంగడి కొరత తీర్చి, మళ్లీ నెల్లూరికి మిఠాయిమకుటం పెట్టడానికి పూనుకున్నారు. ఉత్సాహవంతులు, సంస్కారవంతులు అయిన ఈ యువసోదరుల ప్రయత్నం అభినందనీయం.

మంజు హోటల్‌కు మంచిపేరుంది. నెల్లూరులో చెప్పుకోదగిన, పరిశుభ్రమైన మాంసాహారశాల 'మంజు'తోనే మొదలైంది. తర్వాత ఆదారిలో మరెన్నో ప్రవేశించాయి. కాని ఆనాటికీ ఈనాటికీ 'మంజు' స్థాయి, స్థానం ప్రథమశ్రేణిలోనేవుంది.

ఆ 'మంజు'కు అనుబంధంగా స్థాపించినదే 'మంజు స్వచ్ఛమైన నేతిమిఠాయిలు' మంజు ఆవరణంలో మరొకటైన ఈ స్థానం కట్టించారు. శక్తివంతం చిన్నదే అయినా కంటికింపుగావుంది. పరిశుభ్రమైన షోకేసులతో ఆరోగ్యసూత్రాలను దృష్టిలో వుంచుకుని నిర్మించబడిగావుంది. సినిమాహాళ్ళు, ఆరోగ్యహర్మ్యాలు, పారిశ్రామిక భవనాల నిర్మాణంలో ప్రఖ్యాతిగడించిన హైదరాబాదు ఆర్కిటెక్ట్ చీఫ్ శ్రీ బి.ఎస్. రెడ్డి స్వహస్తాలతో ఇచ్చిన డిజైన్ ఇది.

నేతిమిఠాయిలకు రాష్ట్ర స్థాయిలోనే కాదు, దేశవ్యాప్తంగాకూడా ఖ్యాతిగాంచిన వారు శ్రీ జి. పుల్లారెడ్డి. హైదరాబాదు, కర్నూలు వెళ్ళినవారు పుల్లారెడ్డి నేతిమిఠాయిలను రుచి చూడకుండా తిరిగిరారు. అంతటి ప్రఖ్యాతికి కారకులైన వంటవాళ్ళలో ఇద్దర్ని 'మంజు నేతిమిఠాయిలు' వరించాయి. పుల్లారెడ్డి స్వీట్స్‌లోని రుచులను, రహస్యాలన్నిటినీ మంజు స్వీట్స్‌లో పొదిగి, మనకు అందిస్తారు వాళ్లిద్దరూ!

మిఠాయిలంటే మనకిప్పుడు నెల్లూర్లో లభ్యమయ్యేవి కొద్దిరకాలే! లడ్డు, జిలేబి, మైసూర్‌పాక్, జాంగ్రీ, రసగుల్లా... వగైరా వగైరాలు. ఎంత చెప్పుకున్నా ఆ పది పన్నెండురకాలే! కాని 'మంజు మిఠాయిలు' ఆ నలుగురు నడచిన దారిన నడవదలుచుకోలేదు. కొత్త రకాలను అందిస్తాం; కొత్త రుచులు చవిచూపిస్తాయి. మన నెల్లూర్లో మునుపెన్నడూ ఎరుగని మిఠాయిలు 'మంజు' తయారుచేస్తుంది.

ఎక్కువకాలమూ - ప్రత్యేకించి శాకాహారులు - చెప్పాలి. మంజుహోటల్ మాంసాహారశాల గనుక, దానికి అనుబంధంగా ఏర్పడ్డ మంజు మిఠాయిలు శాకాహారులకు నిషిద్ధం అనుకుంటే అది పొరబాటు. మేనేజిమెంటు వరకే మంజుహోటల్‌తో అనుబంధం. మిఠాయిల తయారీ మంజులో జరగదు; ఆ ఆవరణంలోనే జరగదు. బజారులోపల్లో 'మంజు' యజమాని రమణారెడ్డి ఇంట్లో మిఠాయిలు తయారీకి ప్రత్యేకంగా నిర్మించబడిన గదులలో తయారవు


—గొప్ప 8వ పేజీలో



మంజూ మిఠాయిల మధురలోక రూపకల్పకుడు,
శ్రీ బి.ఎస్. రెడ్డి ఎం.ఎస్. (USA)



'మంజు' సోదరుడు
శ్రీ కె. కృష్ణారెడ్డి



'మంజు' భోజనహోటల్‌కు అలంకారం మంజు మిఠాయిశాల



'మంజు' మిఠాయి శాలకు శ్రీకారంచుట్టిన సోదరుడు
శ్రీ కె. రమణారెడ్డి

హాంప్ హాంప్!!

★ ★ ★ ★ ★

మంజు మిఠాయిలకు మా సుభాకాంక్షలు

హోటల్ అజంత

(Non Vegetarian Boarding & Lodging)

(ఫోన్ : 100)

ట్రంకురోడ్డు :: నెల్లూరు

మంజు మిఠాయిలకు అభినందనలు

హోటల్ స్వప్న

మాంసాహార భోజనశాల

ట్రంకురోడ్డు (పొన్న లగడ్డవారివీధి) నెల్లూరు

ఫోన్ : 888

జయహో — మంజూ మిఠాయి!

మెడికల్ సెంటర్

(మందుంషాపు)

ట్రంకురోడ్డు — నెల్లూరు

ఫోన్ : 1089

మంజూ మిఠాయిలకు హృదయపూర్వక స్వాగతం

రామకృష్ణ కార్పొరేషన్

ఎ. సి. సి. సిమెంటు స్టాకిస్టులు — ఇనుప వ్యాపారులు

సంతపేట, నెల్లూరు

రామకృష్ణ ఇండస్ట్రీస్

సూబేదారుపేట — నెల్లూరు.

ఫోన్ : 688

మంజూ మిఠాయిల ప్రారంభోత్సవ సందర్భంలో

మా సుభాకాంక్షలు

కృష్ణా ఇండస్ట్రీస్

మెసిఫ్ కరూర్ సిమెంటు కాంక్రీటు పైపులు

గవర్నమెంటులు — నెల్లూరు

ఫోన్ : ఫ్యాక్టరీ 809, ఇల్లు 589

జయీభవ! మంజు మిఠాయి!

శ్రీ ద్వారక లాడ్జి

మద్రాసులో మీ మకాముకు మీ ఇంటిని మరపించే వసతి

ఎల్వర్డ్ ఎలియట్స్ రోడ్డు - మద్రాసు

ఫోన్ : 81094

మంజూ నేతిమిఠాయిల ప్రారంభోత్సవానికి

మా సుభాకాంక్షలు

మద్రాసులో వేచ్చిరగన్న నెల్లూరు హోటల్

హోటల్ నవయుగ

(మాంసాహార భోజన వసతిగృహం)

ఎల్వర్డ్ ఎలియట్స్‌రోడ్డు - మద్రాసు

ఫోన్ : 76164

మా సోదరి

'మంజు నేతిమిఠాయి'

దినదిన ప్రవర్ధమానమై, అగణిత ఖ్యాతినార్జించి, అశేషాంధ్రప్రజల అదరాభిమానాలను చూరగొనాలని మనసారా ఆకాంక్షిస్తున్నాము.

జి. పుల్లా రెడ్డి

ప్రొప్రయిటర్ : మెసర్స్ జి. పుల్లారెడ్డి నేతి మిఠాయిలు

హైదరాబాద్, కర్నూలు

రంజా అయిన

'మంజు' మిఠాయిలకు

మన స్వాగతం

నెల్లూరు పైన్స్

(సూళ్ళూరుపేట ఎదురు)

నెల్లూరు.

మధురం మధురం మనోహరం!

'మంజు' మిఠాయి మనోహరం!

జ్యోతి పైన్స్

నాంపల్లి - హైదరాబాద్

తీపి రుచులకు రాజా

మంచి మిఠాయి 'మంజు'!

కాస్టిసెస్‌టల్ పైన్స్

సూబేదారుపేట - నెల్లూరు

స్వాగతం! సుస్వాగతం!

మంజు మిఠాయిలకు

స్వాగత్ పైన్స్

(అత్యధిక ఖర్చుతోను ఎదుట)

నెల్లూరు

నెల్లూరీయులకు ప్రాణప్రదమై

వర్ధిల్లుతున్న మిఠాయి 'మంజు'!

నిత్యమూ మా స్వాగతం!

సిండికేటు పైన్స్

సూబేదారుపేట - నెల్లూరు

Sweet Thoughts
on the occasion of the
Inauguration of

MANJU SWEETS

CITY DRESS HOME
Tailors & Textilers
Trunk Road, Nellore
Phone : 444

మంజు మిఠాయిలకు

స్వాగతం! సుస్వాగతం!!

హోటల్ సుప్రియ

(ఏర్ కండిష్డ్ శాకాహార భోజనశాల)

పాండిబజారు — మద్రాసు-17

తియని తలపులు కల్గిస్తున్న

మంజూ మిఠాయిలకు స్వాగతం!

హోటల్ శ్యామ్

(First Class Lodging House)

వి యస్ రోడ్డు — మద్రాసు-17

ఫోన్ : 144560

మంజూ మిఠాయిలకు మధుర స్వాగతం!

కోమల విలాస్

(శాకాహార భోజన హోటల్)

(బస్సురోడ్డు (ఫోన్ :105) నెల్లూరు

ప్రారంభోత్సవ శుభవేళ

మంజూ మిఠాయిలకు అభినందనలు

నందా లాడ్జి

మంజుపేథి -- నెల్లూరు

Hearty Greetings to Manju Sweets

Sreenivasa Auto Spare - Parts

(Opp. V. R. College)

Trunk Road (Phone : 835) Nellore

★ ★ ★ ★ ★ మంజూ పీఠాం!

మంజూమిఠాయీ! బ్రైమండ్!

నిర్మల కాఫీవర్క్స

ట్రంకురోడ్డు — నెల్లూరు

ఫోన్ : 280

మంజు స్వీట్స్‌కు స్నేహ సాహార్ద

శుభాభి నందనలు

నిర్మల వక్కపొడి

ట్రంకురోడ్డు — నెల్లూరు

ఫోన్ : అంగడి : 795, ఫ్యాక్టరీ : 796

మంజు నేతి మిఠాయిలకు

ఎదురు చూస్తున్నాం!

సంపత్ ప్రొవిజన్స్

(పరిశుభ్రమైన బిల్లరసామాను అంగడి)

స్టోహవుస్‌పేట — నెల్లూరు

తలుపులు తెరవండి-

'మంజు మిఠాయి'కి

స్వాగతమివ్వండి!

నవ నెల్లూరికి గర్వకారణం

ఆంధ్రా బ్యాంకు

ట్రంకురోడ్డు, నెల్లూరు

ఫోన్: 58

మంజు మిఠాయిలకు

మా శుభాకాంక్షలు

వెంకటేశ్వర మెడికల్స్

పప్పులవిధి స్టోహవుస్‌పేట

నెల్లూరు - 1

ఫోన్ : 366

Hearty Felicitations
To
MANJU SWEETS

Kiran Automobiles

Anicut Road,
Nellore. Phone : 894.

మంజు స్వీట్స్‌కు స్వాగతం!

త్రివేణి రెస్టారెంట్

సుబేదారుపేట — నెల్లూరు

మంజూ మిఠాయిలకు స్వాగతం!

ఉమ ప్రింటర్స్

సుబేదారుపేట - నెల్లూరు

We wish God speed and
Great Success to you

MANJU SWEETS!

M/s **NATIONAL ELECTRONIC SERVICES**

Egmore High Road,
Madras

మంజు మిఠాయిలకు విజయాభవ

కె. వి. ఆర్. బ్రదర్స్

(Bus Fleet Owners)

ట్రంకురోడ్డు (ఫోన్ : 224) నెల్లూరు

మంజు మిఠాయిలకు

మా విజయాకాంక్షలు

రవి కాఫీవర్క్స

ట్రంకురోడ్డు - నెల్లూరు

Prince Sweet darling of the Nellorians
MANJU PURE GHEE SWEETS
Welcome to you! Welcome to you!!

REDDY WINES

ANANTAPUR

నెల్లూరుకు నవశోభ — మంజూ మిఠాయీలు!

నవయుగ ట్రేడర్స్

(ఆక్సిజన్ బస్టాండు సమీపం)

నెల్లూరు — ఫోన్ : 1001

మంజూ మిఠాయిలకు శుభాకాంక్షలతో

నాతా వెంకటశేషయ్య

(బిల్లరసామాను వర్తకులు)

స్టోహవుస్‌పేట (ఫోన్ : 257) నెల్లూరు

నెల్లూరుకు శతవిధాలుగా

మాధుర్యం పంచిందే సన్నాయి

మంజు నేతి మిఠాయి!

మనలోమాట — వంటకం

'కాకొగ్యాడ'తోనేనా!

రెడ్డి అండ్ రెడ్డి

ఫోన్ : 666 — నెల్లూరు

మంజు మిఠాయి!

కల్తీయుగంలో స్వచ్ఛమైన నేతి
పదార్థాలు అందిస్తున్న నీ నిజాయితీకిదే

మా తోరణం!

మణి మెడికల్స్

ఫోన్ : 446

కొప్పులగడ్డవారివీధి — నెల్లూరు

నెల్లూరుకు కొత్తరుచులు అస్తున్న
మంజు మిఠాయిలకు—

నెల్లూరుకు సూపర్‌బజారు శోభను కల్గిస్తున్న

పినాకిని ఏజన్సీస్

ట్రంకురోడ్డు (ఫోన్ : 1284) నెల్లూరు

హార్దికాభినందనలు.

మంజూ మిఠాయిలకు సాహార్ద

శుభాభి నందనలు

నెల్లూరు రెడ్డి హోటలు

నాంపల్లి - హైదరాబాదు

సింహపురికి స్వచ్ఛమైన నేతి మిఠాయీలు అందిస్తున్న

మంజుకు మా అభినందనలు

చంద్రభవన్ టీలెక్స్

(నెల్లూరులో ఫ్లాన్ వసతి గృహము)

నెల్లూరు

ఫోన్ : 1256

ఎన్నాళ్ళకెన్నాళ్ళకు!

(5వ పేజీ కొరవ)

శాయి. ఆర్కణ్ణుంచి 'మంజు'కు పరఫరా చేయబడ్తాయి.

ఇదికర్తియుగం. పిల్చేగాలి చగ్గర్నుంది ఏదే పదార్థంచాకా అన్ని కర్తియే! ఐతే 'మంజు మిఠాయిలు' ఆ యుగంలోకి తొంగిచూడ్డంలేదు. వెన్నకాచిన స్వచ్ఛమైన నేతితోనే మిఠాయిలు తయారవుతాయి. ఇందులో రాజీలేదు, నర్దుబాటులేదు. ఆరు నూరైనా నూరు ఆరైనా స్వచ్ఛమైన నెయ్యితప్ప మరొకటి వాడడం జరుగదు. ఆది దొరక్కపోతే అంగడైనా మూసుకపోతాంకాని, దానాన్ని మోసం చెయ్యం అంటున్నారు 'మంజు' సోదరులు.

మరొకవంగతి– ఈ మంజు మిఠాయిల తయారీలో అవరహస్తకరు చొటులేదు. Untouched by hand అంటారే అట్లా తయారవుతున్నాయి ఇవి. శుభ్రమైన అందమైన ప్యాకెట్లలో తప్ప, చేతుల్తో మిఠాయిలు ఎట్ట అందివ్వడం అనేది జనం కలలు: పొట్లాలు గిట్టాలు కట్టడం అన్నలు వుండదు.

మంజు మిఠాయిలు నెల్లూరీయులకు కల్గిస్తున్న గొప్పతలిష్ పరొకటుంది. అది పెళ్ళిళ్ళరు, పార్టీలకు మిఠాయిలు సరఫరా చేయడం. ముఖ్యంగా పెళ్ళిళ్ళ సీజన్లో వంట వాళ్ళకెక్కడలేని గిరాకీ. ఒకవేళ వంటవాళ్ళు దొరికినా వాళ్ళతో విగడం మహాకష్టం. ఇంతా చేసి తృప్తివుండదు. పిదో అదరాబాదరా చేయించడం; జనుకున్నట్టు, రుచికరంగా, పరిశుభ్రంగా అవి తయారుకాకపోవడం తరచు జరుగుతుంటుంది. పార్టీలకూ అంతే!

ఇకమీదట ఆ ఒరపు 'మంజు మిఠాయిలు' ఆనందంతో మోస్తాయి పెళ్ళి ఎంత పెద్దదైనా, ఎంత చిన్నదైనా; ఎన్ని రకాల మిఠాయిలు, ఎన్ని వేల సంఖ్యలో కావల్సినా 'మంజు' సిద్ధం! ఎక్కడా ఏ దొరకా లేకుండా మిఠాయిలు తయారు చేసిచ్చి, మన పెళ్ళిళ్ళలో ఒక పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యత మనకు తప్పించేస్తారంట. 'ఎంత హాయి మంజు మిఠాయి' అని పెళ్ళి పెద్దలు చక్కా యుగళగీతం పాడుకునేట్టు చేస్తుంది

నిజానికి నెల్లూరికి ఎంతో మిఠాయిల కొరత చాలావుంది. ఈ గలు మునుడుకుంటూ, దుమ్ము కొట్టుకుంటూ, మానవానన ముక్కులు పగగొడ్తుంటే గతిలేక, గత్యంతరంలేక అమిఠాయిలే కొనుక్కొని తృప్తిపొందుతున్న నెల్లూరీయులకు 'మంజు మిఠాయిలు' గొప్ప అవకాశం! దీన్ని మనం ప్రోత్సహించాలి; ఈ ప్రయత్నాన్ని అభినందించాలి.

"ఆంధ్రలోన పెదుళ్ళమిఠాయిల పేరు
వర్ణనాతీతంబె వసులకోరు
మంజుహోటలోరు మనవారు నెల్లూరు
కడవకడవరండి, త్వరపడండి!"

——

SWEETNESS — NEATNESS — PURITY — THY NAME IS

MANJU SWEETS

M. JAYAGOPAL
WINE MERCHANTS
NELLORE — PHONE: 684

మా తొలిపొద్దు విరిసిన మధురసౌరభాలు విరజిమ్మే శుభసమయాన

మా హర్షాభినందనలు

హోటల్ మంజు
మాంసాహార భోజన హోటల్
జొన్నలగడ్డవారివీధి – నెల్లూరు
ఫోన్. 522

Congratulations, Manju Sweets!:
It is a bold venture! Yet a Sweet venture!!
INDIAN OIL & FERTILIZES Co
Nellore

మంజు మిఠాయిలకు హార్దికాభినందనలు
వెంకటేశ్వర రైస్ మిల్లు
స్టోబావుస్‌పేట — నెల్లూరు

మంజు మిఠాయిలు
లోక ప్రసిద్ధం కావాలి!
శ్రీ వెంకట్‌శ్రీనివాస టింబర్ డిపో
సంతపేట - నెల్లూరు

Wish you best of Luck
MANJU SWEETS!
B. N. REDDY M. S. (USA)
Chief of Virgo Architects & Engineers
6-1-1063/B Ist Floor, Rajbhavan Rd-
HYDERABAD-4

మంజు మిఠాయిలు మరవరానివి కావాలి!
వారికిపే మా శుభాకాంక్షలు
నవయుగ లాడ్జి
ఆత్మకూరు బస్‌స్టాండ్ సమీపం
నెల్లూరు - ఫోన్- 727

HEARTY FELICITATIONS TO
Manju Pure Ghee Sweets
Sanjeevi Finance Corporation
AJANTHA BUILDINGS
TRUNKROAD — NELLORE
Poone: 770.

కళలకు నెలవు మా నెల్లూరు కళకళలాడే మిఠాయిలకూ-
అనిపిస్తున్న 'మంజు మిఠాయి'కి కళాభినందనలు
మునిఆర్ట్స్
సంతపేట, నెల్లూరు

మధుర సంగీతంలాంటిది మృదుమధుర అధరామృతం లాంటిది
'మంజు' మిఠాయి
సాయినాథ ఆండ్ కో.,
PHILIPS DEALERS
ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్- 78

మంజు నేతిమిఠాయి యిచ్చే మధురోహ
శుభాకాంక్షలతో
సుందరయ్య
(నేతివ్యాపారం)
బృందావనం - నెల్లూరు.

ఎన్నాళ్ళకు, ఎన్నేళ్ళకు, స్వచ్ఛమైన నేతిమిఠాయి!!
మంజు మిఠాయి కీర్తి దిగంతాలకు వ్యాపించాలి!
రాజరాజేశ్వరీ ఏజన్సీస్
పప్పులవీధి, నెల్లూరు.
ఫోన్: 419.

అవిశ్వాసం

(మొదటిపేజీ [తరువాయి])

పాలించాలని నమితిలోని ఒక ఎల్.డి.సి. సమ్మె విషయంలో ముఖ్యమంత్రి స్థాయిలో జనవర్గాల తలపడినట్లున్నాయి రాజకీయ వివాదాలుంటే రాజకీయంగా పోట్లాడుకోవడం, తెల్చుకోవడం బాగుం టుంది కాని; గుమాస్తాలు, వర్కర్సుల కార ణంగా సాముగరిడీలకు తయారుకావడం రోతగదా!

ముఖ్యమంత్రి ఎవరికి ముఖ్యం? ఎవరికి అనుకూలంగా వున్నాడు? ఎవరి పనులు చేస్తున్నాడు?-మన ఎం. ఎల్. ఎ. లకు, రాజకీయ వాదులకు ఇది ప్రాణప్రదమైన విషయం. తమ ప్రతిష్ఠ దీనిమీద ఆధారపడి వున్నాయని వారు భావిస్తుం టారు. ఆ పేరుమీదుగా అధికార్ల వద్ద పర పతి సంపాదించుకొని, పనులు చేయించు కుంటుంటారు ఆ ప్రయత్నం అందరిలోనూ వున్నట్లుంది. ముఖ్యమంత్రి ఎవరికీ దిక్కు కుండా దక్కకుండా, అందరికీ చెవి యిస్తు న్నట్లేవుంది. కాని లోతుగా చూస్తే, ఆయన మొగ్గు కొద్దిగానైనా ఒక వైపు వున్నట్లు అర్థమవుతుంది. ఒక సమితి ఆఫీసు మేనే జరు బదలీ జరిగితే, ఒకరి ప్రమేయంతో దాన్ని రద్దుచేశారట. ఇంకొకరి కోర్కెతో ఒక ఎల్. డి. సి. ని బదలీ చేశారట. ఇప్పుడు బి. డి. ఓ ను మార్చి మరొకరి అభీష్టాన్ని తీర్చాడు. ఈ విధంగా అందరికీ బోధిస్తున్నట్లున్నాడు ముఖ్యమంత్రి. అందు వల్లే మంత్రివర్గ విస్తరణ సమయంలో ఒక సమితి అధ్యక్షుడు పోయి అడిగాడట- నేను ఏ వర్గానికి చెందని వాణ్ణి; నేనొక్కణ్ణే ప్రత్యేక వర్గం; నాకు మంత్రిత్వం ఇస్తే ఏ వర్గానికీ అసూయ లేకుండా పోతుంది అని విన్నవించుకున్నాడట. నీవు ఎం. ఎల్. ఎ. వి కావు, ఎం. ఎల్. సి. వి కావు, నీకు మంత్రిత్వం ఎట్లా ఇవ్వడం? అని ముఖ్యమంత్రి ప్రశ్నిస్తే; తనకు తలచు కుంటే అదెంత పని అన్నాడట ఆ సమితి రాజు. మంత్రిత్వం ఎంత సులిసైనదనే దానికే కాదు; ముఖ్యమంత్రి వద్దకు అంద రికీ ఎట్లా ప్రవేశముంటున్నదో తెలుసు కోడానికే ఈ సన్నివేశాన్ని వుదహరిం చాను.

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారికి ఇంకా కాంగ్రెస్ ప్రవేశం దొరకలేదు కాని; ఆయన మాత్రం కాంగ్రెస్ రాజకీయాల్లో కలసిపోయి, ముఖ్యమంత్రి ప్రాపుకోసం తంటాలు పడుతున్నట్లుంది. శ్రీ రామ గోపాలరెడ్డి కోసం 'కాడి మామూలు'గా మంత్రిత్వ శ్రీ మీగాడు. తన అన్న పునరా రా[ష్ట్రా]నికి కృషి చేశాడు. ఆయనకు తిరుపతి దేవాలయ సభ్యత్వం మొదలు, ఎం. ఎల్. సి. సభ్యత్వం వరకు అని అడిగాట్లుంది. ఇక ఎన్నెన్ని వాట్లో ముఖ్యమంత్రిని ఆశ్రయించినట్లుంది. ఒక్కటీ నెరవేరినట్లు లేదు. అటువు గూటూరు హాస్పిటలు స్పెషల్ వాడకానికి చెందింది. ముఖ్య మంత్రి ఆత్మీయం వీరి విషయంలో మాత్రం ప్రతికూలంగావుందా అనిపిస్తుంది. మొత్తా నికి వీర ప్రతిపక్షీయుడుగా వుండిన శ్రీని వాసులురెడ్డి, కాంగ్రెస్ ప్రవేశ ఆరాటంతో విలువ లేకుండా చేసుకున్నాడు!

ఓ. వ. చేన్నా మేనోర మాత్రం రెండు రంగాల్లో యుద్ధం చేయగలుగుతాడా? అది అవసరమా?

బోటులేదు మరొకసారి పరిశీలించు కుందాం.

నెల్లూరుముచ్చట్లు

(4 వ పేజీ కొరవ)

ధ్యక్షుడు శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డి కొండమీదనే మకాంవేసి, స్వంత పర్యవే క్షణలో లోపాలులేకుండా జరిపించిన ట్లున్నాడు.

పెంచలకోనకాని, నరసింహులుకొండ కాని—ఆ వున్న మిపండువెన్నెలలో సుందర ప్రకృతి ప్రకాశించడం, లక్షలాదిజనం పర వశించడం నేత్రపర్వంచేస్తాయి. దేవుళ్ళ కంటే ఆకర్షణను, ఆహ్లాదాన్ని కల్గించేవివే!

కంటిడాక్టర్ను మార్చారు- ఉత్తడాక్టర్ను వేశారు!

పెద్దాస్పత్రి కంటి డాక్టరు శ్రీ పి. రము రామరెడ్డి బందరుకు కాబోలు బదలీ చేయ బడి, వారి స్థానంలో సెలవులోవుండిన డాక్టరు పి. రామచంద్రారెడ్డి నియమింపబడి నారు. అంటే కంటి డాక్టరును బదలీచేసి, వుత్త డాక్టరును వేశారన్నమాట! వైద్యశాఖ ఎంత గ్రుడ్డిదో, నిర్భాగ్యమైందో దీనినిబట్టి అర్థమవుతుంది.

పెద్దాస్పత్రి నేత్ర వైద్యవిభాగానికి రోజూ కనీసం 100-150 మంది రోగులు వస్తుం టారు; చికిత్స పొందుతుంటారు. వారానికి కనీసం 25 ఆపరేషన్లు జరుగుతుంటాయి. ఇప్పుడు వీరందరు ఏమిచేయాలి? ఎక్క డికి పోవాలి? రోగుల అవస్థ పోనీండి; అంతపెద్ద ఆస్పత్రిలో కంటి డాక్టరు లేకుంటే ఎంతలోపం? ఈ లోపాన్ని గను నించి వెంటనే కంటి డాక్టర్ను నియమించ వలసిందిగా వైద్యశాఖకు కోరుతున్నాము.

డాక్టరు రమునాథరెడ్డి సమర్థతలోనే కాదు, సేవాదృక్పథంలోనేకాదు, సిబ్బంది లోకూడా ఉత్తముడని చెప్పాలి. మిత భాషి; ఆదర్శి నమస్కృతి చూపేవాడు; నందలేని వ్యక్తి. జిల్లాలో అనేకంగా జ రిగిన నేత్ర శిబిరాల్లో అన్యాయంగా సేవచేసిన వ్యక్తి. నాలుగేళ్ళపాటు వుండినాడనేది అనర్హత కాకుంటే, నిజాయితీపరుడుగా వుండ తగినవాడు. ఎంతకాలమున్నా ఏ దోషమూ అంటని వ్యక్తి.

లారీ ప్రమాదంలో ఇరువురి చావు

8 తేది వేకువ ఎ. పి. డబ్ల్యు 3419 లారీ మద్రాసునుండి పొన్నూరుకు వస్తూ అప్పన్నగెటువద్ద తల్లక్రిందులైంది లారీ మీదనిద్రపోతుండిన దింతలవారిపేలిచెప్పుల వ్యాపారులు షేక్ మస్తానవలి(25), షేక్ ఆదంపవి (25) పొటాష్ బస్తాల క్రిందపడి చచ్చిపోయారు. డ్రైవరు, క్లీనరు, మరో ప్రయాణీకుడు నిరపాయంగా తప్పించు కున్నారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి	920-00
మసూరి		950-00
దొంగనంబర్లు		850-00
ఐ. ఆర్. 20		840-00
సజ్జలు		1300-00
జొన్నలు	(దేశ)	1500-00
,,	(హై)	1300-00
రాగులు		1200-00
వేరుశనగకాయలు 10 కెజి		23-00

మంత్రి మండలి

(4 వ పేజీ కొరవ)

ప్రోత్సహించాలని, వారు విరాళాలిచ్చేసంస్థ లకు వారిపేరుపెట్టాలని అన్నారు.

మంత్రి—మండలి జూనియర్ కాలేజిలో ఉపాధికల్పనానుకూలమైన కోర్సులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తూం దన్నారు. త్వరలో ఒక కమిటీ నియమింప బడుతుందట; ఆ కమిటీ అన్నికాలేజీలు పర్య టించి వాటి స్థితిగతులను పరిశీలిస్తుందట. దాని రిపోర్టుమీదనే ప్రయివేటు కాలేజీలకు గ్రాంట్లు మంజూరు చేయడం ఆధారపడి వుంటుందట. క్రమశిక్షణ, విద్యాసక్తికల్గిన కాలేజీలకు ఐదేళ్ళకుముందే గ్రాంట్లు యిస్తారట.

ప్రిన్సిపాల్ శ్రీ వి. మాధవరావు స్వాగతిస్తూ తమ కాలేజీలో అంతా క్రమ శిక్షణను అక్షరాలా పాటించేవారేనని; కమిటీ, అధ్యాపకులు, పిల్లకాయలు, ఆఫీసు సిబ్బంది, కుర్చీలు, బెంచీలు...అంతా క్రమశిక్షణ కలిగినవారేనని ఒక సర్టిఫి కేటు యిచ్చుకున్నారు. సదరు సర్టిఫికేటు నిజమైతే 'సర్వోదయ'కు నాలుగేళ్ళకే గ్రాంటిస్తామన్నారు మంత్రి. అందరూ హర్షధ్వానాలు చేశారు. కాని మంత్రిగారి హామీ 'కండిషనల్' అని చప్పట్లు చరిచిన వారు గుర్తించినట్లులేదు!

సాయంకాలం డి. కె. డబ్ల్యు. కాలేజి దశమ వార్షికోత్సవం. మంత్రి శ్రీ మండలి అధ్యక్షించారు; మంత్రితుల్యుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డి ప్రసంగించారు. విద్యార్థి యూనియన్ అధ్యక్షురాలు కుమారి ఎస్. విలాసిని స్వాగతించింది. ప్రిన్సిపాల్ అహ్మద్ బీబీ సుదీర్ఘమైన నివేదకలో పదేళ్ళ చరిత్రను, ఇటీవలి అభివృద్ధిని వివ రించింది. మొన్నటి పరీక్షఫలితాల్లో ఇంటర్‌కు 60 శాతం, బి. ఏ. కు 62శాతం, బి. ఎస్సి. కి 45 శాతం వచ్చిందట. తమ కాలేజిలో డిగ్రీలుపొందిన 47 మంది విద్యా ర్థినులు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో వున్నారట. నాలుగన్నర లక్షలతో లాబో రేటరీ, లైబ్రరీ, పర్నిచరు సమకూర్చారట. 10 వేలతో పాఠ్యగ్రంథాల లైబ్రరీ పెట్టా రట. ఇటీవలనే ఒక సెన్సినోర్డు ప్రారం భించారట. సెన్సినోర్డు కల్గిన మహిళా కళాశాల మరొక్కటిలేదట. డి. కె. కాలేజిని ఆటోనమస్ కాలేజిగా సెలెక్ట్ చేశారు. ఐదేళ్ళు దాన్నించవద్దన్నారిచ్చే అది అమలు చేయవచ్చును.

శ్రీ ఆర్. వి. ఆర్-ప్రస్తుత కళాశాల విద్య రాజా దస వ్యవంతో చూపించారు. సన జనానికి అందుబాట్లో లేకుండా పుంచారని. ఈ విధానాన్ని మార్చి, కరెస్పాం డెన్సు కోర్సులకు ప్రాధాన్యమివ్వాలని అన్నారు. డి. కె. కాలేజిలో ఇంగ్లీషు మీడియం లేనందువల్ల కొందరు బి ఏ వు వాశకు వెళ్ళవలసివస్తూంరని, కనీసం ఒక సెక్షన్నైనా రాముంజూరుచేయాలనికోరారు.

శ్రీ కృష్ణారావు కాలేజీ హాస్టల్ను ప్రారంభిం చారు. నెల ఫీజు రు 60 లకు దాటకుండా, మంచి భోజనం పెట్టగల్గుతున్న హాస్టల్ వార్డెన్ వి. వరలక్ష్మిగారిని అభినందిం చారు. కాలేజిలో హోంసైన్సు బి. కాం. పెట్టడానికి సహాయం చేస్తామన్నారు; ఇంగ్లీషు మీడియం ఒక సెక్షన్ ఇస్తామ న్నారు. జనాభా పెరుగుదల ప్రమాదం గురించి కాలేజిల్లో శాస్త్రీయంగా బోధించే అవకాశాలుండాలని, ముఖ్యంగా స్త్రీల కళా శాలల్లో 'జనాభా విద్య' అనేదొక భాగంగా పెట్టాలని అన్నారు. కుటుంబ నియంత్రణ పేరట కోట్లకు కోట్లు ధారపోసి, ఎక్కడ బిడ్డినాఎగ్రత్రికోటాల్లో ఉదరపెట్టేస్తున్నదే ప్రభుత్వం; అది చాలకనా కాలేజీలమీద కూడా దండయాత్ర?

చదువుల్లో, ఆటపాటల్లో గెలుపొందిన వారికి మంత్రిగారు బహుమతులిచ్చారు. విద్యార్థి యూనియన్ కార్యదర్శిని, ఇంటర్ విద్యార్థిని కుమారి ఎం. భాస్కరలక్ష్మి దాదాపు పాతిక పుస్తకబహుమతులైనా పొంది వుంటుంది-చదువులో, పోటీల్లోనూ!

చివరన విద్యార్థినులు శ్రీ జె బాపురెడ్డి నృత్య నాటిక 'ఋతురాగం' హృదయంగ మంగా ప్రదర్శించారు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరుటవున్ సుందరగిరివారివీధి బట్టా వెంకటసత్యనారాయణగారి హక్కు అనుభవములో నున్న ఇంటి నెంబరు 48, వార్డునెంబరు 14 గల 2 అంతస్తుల భవ నము విక్రయమునకు సిద్ధముగానున్నది. వలయువారు ఈ క్రిందివారిని సంప్రదించ వలెను.

సూరం వెంకటశేషయ్య.

(చైనా దంతవైద్యశాల ఎదురుగా)
సుబేదారుపేట - నెల్లూరు.

WANTED

A Technical Instructor.
Should have passed Typewriting Higher Grade and Shorthand Lower Grade Examinations
Salary: Rs. 120 to Rs. 250.
Native of Nellore preferred.
Contact:

Principal,
RAVI INSTITUTE OF COMMERCE,
Mutharaju Gopal Rao Street,
Trunk Road - Nellore

ఇండపొట్లు అమ్మబడును

నెల్లూరు బాలాజీనగరు చివరమంచి సిరివెన్నెల ఫ్లాట్లు అమ్మబడును వెంటనే రిజిష్ట్రేషన్ చేసి యివ్వబడును

వివరములకు:-

పులిమి దినకర్‌రెడ్డి
కావలివీధి, లేదా
వి. ప్రభాకర్
19/12 బాలాజీనగర్,
నెల్లూరు-2.

WANTED
TEACHERS

Wanted for a Tutorial College efficient Teachers to teach Maths, Science and English. Retired teachers preferred.
Wanted for a English Medium School Anglo - Indian lady teachers to teach Grade I to V Salary according to qualifications and efficiency.

Apply to:-
Advt. Box No. 210
ZAMIN RYOT,
NELLORE.

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు 20-00
6 మాసములకు	రు 11-00
విడిప్రతి	0-40

శ్రీ బి. స్వామిదాసు ఇంగ్లీషు మీడియం స్కూలు

16/611, శంకర అగ్రహారము-నెల్లూరు.

ప్రారంభము: 10-6-74 అడ్మిషన్లు 1-6-74 నుండి 6వ తరగతి బాలికలకు మాత్రము 10-6-74 నుండి ప్రారంభింపబడును. హాస్టలు వసతి కలదు. గృహిణులకు ఇంగ్లీషు, హిందీ మాట్లాడుటకు వ్రాయుటకు అర్హతగల ఉపాధ్యాయునులతో ప్రారంభింపబడియున్నది. ఇంగ్లీషు చక్కగా మాట్లాడు టకు ఉద్దేశముగల గృహిణులు పాఠశాలలో చేరవచ్చును.

టి. ఎమ్. బాలవిహార్
నెల్లూరు.

కాన్వెంట్ స్కూలులో పనిచేసిన శ్రీమతి ప్రకాశమ్మగారు, అనుభవము గల ఉపాధ్యాయులు, ఆంగ్లో-ఇండియన్ టీచరు, ప్రత్యేకముగ చిన్నపిల్లల శిక్షణలో సుశిక్షితులైన వారితో 'బాలవిహార్' ఈ సంవత్సరం మరల జూన్ 10వ తేదీ నుండి మద్రాసు బస్టాండుకు ఎదురుగా వున్న విశాలభవనములో తెరువబడును. ఈసంవత్సరం ఇంగ్లీషు, తెలుగులతోబాటు, హిందీ, సంగీతము నృత్యముకూడా నేర్పబడును.

అల్లాడి అన్నపూర్ణమ్మ
కార్యదర్శి
సుబేదారుపేట రోడ్డు, నెల్లూరు.

శుభవార్త! సదవకాశం!

అనుభవజ్ఞులు, అసమాన ప్రతిభావంతులు
అయిన ఉపాధ్యాయుల శిక్షణతో-
బి.ఎ. బి.ఎస్సి, ఇంటర్, మెట్రిక్, ఎస్.ఎస్.సి
తరగతులకు ప్రత్యేక బోధన ఇచ్చే

పి. ఎస్. ఆర్. ట్యుటోరియల్ కాలేజి
కోట-నెల్లూరు జిల్లా

ప్రారంభింపబడింది. దీనికి అనుబంధంగా
పి. ఎస్. ఆర్. ఇంగ్లీష్ మీడియం స్కూలు కూడా
ప్రారంభించాము. కాన్వెంట్ విద్యావకాశంలేని
గూడూరు ప్రాంతీయులకిది వరప్రసాదం
అనుభవశాలులైన ఆంగ్లోఇండియన్ టీచర్లచే శిక్షణ ఇవ్వబడుతుంది.

చేరడం మీవంతు! విజయులనుచేయడం మావంతు!
కొద్దిమంది విద్యార్థులకు హాస్టల్ వసతికూడా వుంది.

వివరాలకు:-
పాశెపు రామచంద్రారెడ్డి బి.ఎ (లిట్)
ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్
పి.ఎస్.ఆర్. ట్యుటోరియల్ కాలేజి, కోట - నెల్లూరుజిల్లా

గ్యారంటీ చికిత్స

ఏ కారణము చేతనైనా పురుషులు దాంపత్యములో ఆనందం పొందలేక పోతున్న, లైంగిక పటుత్వము పోగొట్టుకున్నవారు మా చికిత్సవలన కోల్పోయిన పురుషశక్తిని గ్యారంటీగా పొందగలరు.

వివాహమునకు ముందుగాని తరువాత గాని పురుషశక్తి పోగొట్టుకొన్నవారికి, నరముల బలహీనతగలవారికి పత్యములు లేని గ్యారంటీ చికిత్స కలదు. క్రింది అడ్రసులో సంప్రదించండి.

ఉదయం: 9 30 గం నుండి
సాయంత్రం: 8 గం. వరకు

శ్రీ విజయ నాగలక్ష్మి క్లినిక్
వగదాలవారివీధి, (సంతపేటలోగల 4 కాళ్ల మంటపమునకు దగ్గరగల యూనియన్ బ్యాంకునకు ప్రక్కనున్న వీధిలో) నెల్లూరు-1

సంప్రదించండి
భవనములు, ఇండ్లస్థలాలు

మాగాణి, మెట్ట, నీళ్ళ భూములు, వాహనములు విలువైన ఆస్తులు కొనుగోలు చేయుటకు, విక్రయించుటకు సంప్రదించండి.

పెన్నకోట నరసింహులు
(ఎ. సి. సుబ్బారెడ్డి రైసుమిల్లువద్ద)
3/188 నవాబుపేట
నెల్లూరు-2.

ప్రకటన

గూడూరు గ్రామకాపురస్థుడున్ను, నా తండ్రిగారైన లేట్ పోకల బాలకిష్టయ్య నాయుడుగారు తాలూకు, సమిష్టికుటుంబ ఆస్తిలో, గూడూరులో వుండే శ్రీ కృష్ణా రైసుమిల్లు, మరియు ఐ. సి. యస్ రోడ్డులో వుండే మిద్దెయిల్లు మినహాయించి పోను, మిగతా యావదాస్తిలో నాకు సమిష్టిన 1/4 భాగం హక్కు కలదు. సదరు నాకు 1/4 వ భాగం ఆస్తియందు నాకు హక్కు లేదని చెప్తూ, నా తల్లిన్నీ, నా సోదరులున్ను, విక్రయించుటకు ఉద్దేశించుచున్నారు అట్టి విక్రయములు చెల్లనేరవనిన్ని. అందువలన కలిగిన నష్టములకు, కొన్నవారు బాధ్యులగుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
పోకల పాపారావు.

నెల్లూరు జిల్లాజడ్జివారి కోర్టులో
ఎ. యస్. నెం. 1/1974

పామిరెడ్డి చినపుల్లారెడ్డి —అప్పిలెంటు
1. శ్రీమాన్. ఎ. టి. రంగరాచార్యులు,
2. శ్రీమాన్ ఎ. టి. వెంకటనాథాచార్యులు —రెస్పాండెంట్లు.

ఈ నెంబరున అప్పిలెంటు దాఖలు చేసిన అప్పీలులో రెస్పాండెంట్లకు నోటీసు నిమిత్తము 20–6–74 తేదికి వాయిదావేసి యున్నారు. అందువిషయంలో రెస్పాండెంట్లుగల ఆ కేవఱ వాయిదారోజు పగలు 10 గంటలకు పైకోర్టువారియెదుట హాజరై తెలుపుకొనవలెను.

—అల్లాడి సుబ్రహ్మణ్యం,
అప్పిలెంటు అడ్వకేటు.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రు 20–00
6 మాసములకు	రు 11–00
విడిప్రతి	0–40

అమ్మబడును

1. పొంగనెంబరు విత్తనములు (కొత్తగా పండినవి)
2. నానారకముల టెంకాయ మొక్కలు:

జల్లి చెన్నయ్య.
తిక్కవరపువారితోట,
జగదేవిపేట.

మాగాణిభూమి విక్రయము

కాకుపల్లి బిట్ 1. పట్టా నెం 4లో 61, 64, 66 సర్వేనెంబర్లుగల మాతాలూకు మాకు హక్కు భుక్తములు కలిగిన షుమారు 8యు, 50 సెంట్ల విస్తీర్ణముగల మాగాణి భూమిని, మొత్తంగాగాని సగభాగముగాగాని అమ్మబడును. ఫిల్లరుపాయింట్ మరియు షెడ్ కట్టబడి వున్నవి. వివరములకు ఈక్రింది వారిని కనుగొనవలయును.

పుస్తకాల శేషయ్య
17/123 ట్రంకురోడ్డు, నెల్లూరు.

కావలెను

మా ఫైనాన్సు కార్పొరేషనులో పని చేయుటకు అనుభవము అన్ని అర్హతలు కలిగిన ఏజెంటులు కావలెను.

— వివరములకు —
శ్రీ జయలక్ష్మి ఫైనాన్సు కార్పొరేషన్
చిన్నబజారు - నెల్లూరు

కొమ్మిపాడు గ్రామపంచాయతి
టెండరు నోటీసు

రాపూరు తాలూకా కొమ్మిపాడు గ్రామ పంచాయతి మరియు మర్లపూడి గ్రామములో "రేడియో రూము" నిర్మించుటకు గాను సీలువేసిన టెండర్లు 28-5-1974 సాయంత్రము 4 గంటలలోగా సదరు గ్రామపంచాయతి సర్పంచ్‌గారిచేగాని వారి అధికారము పొందినవారిచేగాని స్వీకరింపబడి, అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరుడిపాజిట్టు చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు. టెండరు షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తము: 5,000 లు.
చెల్లించవలసిన డిపాజిట్టు: రూ. 250

వి. పెంచలురెడ్డి,
సర్పంచ్,
గ్రామపంచాయతి, కొమ్మిపాడు.

సూళ్లూరుపేట డి. ము కోర్టులో
వలాస డి యం. సి.
ఓ. యస్ 24/72 ఐ ఏ 48/73

మన్నె సత్యనారాయణ —వాది.
బొమ్ము బాగ్యరాజు వగైరాలు —ప్రతివాదులు

— ప్రకటన —

ఈ నెంబరు డిక్రీవిషయకము వగైరాలు క్రింద ప్రతివాదుల తాలూకు యీ దిగువ వివరించిన స్థిరాస్తి పైకోర్టువారియెదుట 3-6-1974 తేది వేలంవేయబడును. వేలము వారు వచ్చి పాడుకొనవచ్చును.

1) శ్రీకాళహస్తి జిల్లా సూళ్లూరుపేట సబ్ డి. వారి యిలాకా సూళ్లూరుపేట తాలూకా కారువ యిలాకా వాకాడు గ్రామములో పట్టా నెం. 1155 సర్వే నెం. 416/4 యు 0-15ట్లు 0.6003 హె. తిరాయితీపల్లం కొత్తచెరువు పాలం ఆమీనా వాల్యు రూ 975 లు వాది వాల్యు రూ. 300 లు.

2) టిటో పట్టా నెం. 1152 సర్వే నెం. 413/5 యు 0-54 ట్లు 0.2160 హె. తిరాయితీపల్లం కొత్తచెరువు పాలం ఆమీనా వాల్యు రూ. 3570 లు, వాది వాల్యు రూ. 1080 లు. మొత్తము హద్దులు [తూ] కాలువ కన్నయ్య తిరాయితీపల్లం [ద] కొనకన్నాయి శా. పల్లం [ప] కేశవ గారమ్మ పల్లం [ఉ] రోడ్డు

—సి. రామకృష్ణ, ఓ. హె. అడ్వకేటు.

పెండ్లిండ్లు

పెళ్ళకూరు పెండ్లి

పెద్దపదవి పొందలేకపోయినా, పేరు పలుకుబడి పెద్దగానే సంపాదించుకోగలిగిన సహృదయుడు, శోధనపూరు కాననత్యుడు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి 4 తేది తన కుమారునికి పెండ్లిచేశారు.

అబ్బాయి-చిరంజీవి వెంకటసుబ్బారెడ్డి; అమ్మాయి—నార్తుమోపూరు శ్రీ విడవలూరు శేషాద్రిరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి కామేశ్వరి.

వివాహం కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది. అనవసర ఆడంబరాలు లేకుండా, జనాకర్షణగా జరిగిన పెండ్లి ఇది. మందు కొండైనా మంచి ఎక్కువగావచ్చారు. అతిథి తార, అతిరాధ ముఖ్యుల్లో మిస్ అయిన వాళ్ళు కనపడరు మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుగారు కూడా హాజరైనారు. వచ్చిన వారికి శ్రీ ఎం. ఆర్. రెడ్డి 'చల్లనిపలుకు'తో ఘనంగా స్వాగతమిచ్చారు. అల్పాహార విందు సింపిల్‌గా, వొక్కటే వదిలిపెట్టాల్సిన అవసరం లేకుండా, సంపూర్ణ సద్వినియోగంగా వుండినది.

పెళ్ళకూరువారి పెళ్ళింటాన్ని మా శివా రెడ్డి—

ఆణిముత్తియాల అమ్మాయి అబ్బాయి
చిలుక గోరువంక చెర్పులు
మాట పలుకు గిలుకు మర్యాదవిషయంలో
పెద్దపేరు మాదు పెళ్ళకూరు

శింగరాజువారి కళ్యాణం

ఉపాధ్యాయుని పోలిక వెలపు, కానివ వండలి సిద్ధయ్య శ్రీ శింగరాజు రామకృష్ణయ్య తనయ సౌభాగ్యవతి శాంతి ప్రియకు; నాగులవ్వంపాడు శ్రీ యం వి. గోపాలకృష్ణరావు కుమారుడు శ్రీ వెంకటరత్నం వి.గాం. కు 3 తేది శ్రీ పాండురంగ అన్నదాన సమాజంలో కళ్యాణం శాస్త్రోక్తంగా జరిగింది.

ఇదీ కమ్యూనిస్టు వివాహంకాదు; ఎం. ఎల్.సి ఇంట పెండ్లిగానే తోపింపజేసింది. -అన్నాడు హాజరైన ఒక జీవరు.

తాసిల్దారు పెండ్లి

కర కంగరకు– చుక్కలనాలుగు కోవూరుకాలావు, కలలోకూడా దుర్మార్గుని దుర్మార్గగానే భావించే సమర్థుడైన అధికారి శ్రీ పి.సి. సుబ్బారెడ్డి తనయ సౌభాగ్యవతి భవానికి; బొడవన్న, శ్రీ వాలకొండారెడ్డి కుమారుడు ఇంజనీరింగు పట్టభద్రుడు రమణారెడ్డికి ఏప్రెల్ 26 తేది నెల్లూరు టవునుహాలులో వరిణయం జరిగింది హాలు కిటకిటలాడింది.

శివారెడ్డి మాటలలో—

పెనుగొప్ప తాసిల్దారు సుబ్బారెడ్డి
కళ్ళనిక్కి నుడిచె కాఫియిచ్చి
రామదాస, ఏమి సోమసురా తండ్రి!
తమ్ముడింక, రాదు ఉండబోలె!

ఇప్పగుంట వివాహం

ఒక్కరెడ్డిపాలెం వాసి, పాడిపెంపు (ఆరు ఆడుగులా మూడు అంగుళాలు వుంటారు!) మనసు కూడా పెద్దదైన మిత్రుడు శ్రీ ఇప్పగుంట సుందరరామరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి శోభకు; దామరమడుగు శ్రీ వి. యానాదిరెడ్డి కుమారుడు చిరంజీవి రామచంద్రారెడ్డికి గత 26 తేది నెల్లూరులో వివాహమహోత్సవం జరిగింది.

అన్ని 'వేడి వేసవి' పెళ్ళిళ్ళయినాయి యంతే!

తోటపల్లిగూడూరు పెండ్లిండ్లు

ఇద్దరు పుత్రికోడళ్లు (ఇద్దరంలోనే పెండి!) నెల్లూరుజిల్లా ఎంతో విశాలమైన యిటువంటి అన్యోన్యత కాదు. చిత్తూరు, కడప జిల్లాలతో వున్న సంబంధాలు, తెలంగాణా రాయలసీమ వర్గాలకి, ఇప్పుడు అనంత పురానికి దగ్గర మాండలీక, ప్రాంతీయ భేదాలు ఆన్యోన్యం లేకుండా పోవాలంటే, ఇటువంటి అంతర మండల వివాహాలు అవసరమనిపిస్తుంది.

తోటపల్లిగూడూరు వాసి, నిష్కపటి శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి బి.ఏ. బి.యల్., కుమార్తెలకు; అందులో పెండ్లాయిమెంటు ఎక్స్చేంజిలో వున్నతాధికారిగా ప్రస్తుతం విజయవాడలో వున్న శ్రీ వి. రాధాకృష్ణారెడ్డి తమ్ముడు, చెల్లెలకు-5 తేది నెల్లూరులో వివాహాలు జరిగాయి.

వెంకురెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి రాజేశ్వరి; అనంతపురం టవున్-శ్రీ పూల రామచంద్రారెడ్డి కుమారుడు శ్రీ దివాకరరెడ్డికి; కుమారుడు ఆయుష్మంతుడు వెంకటకృష్ణారెడ్డికి, గూడూరు సుబ్బుడు స్వర్గీయ సిద్ధారెడ్డి బాలకృష్ణారెడ్డి కుమార్తె సౌభాగ్యవతి జమున.

"పెద్దన్నయ్య, పోడుపెళ్ళిళ్ళు, రాజేశ్వరమ్మ జమున పెండిబొమ్మలనుకొ
వెంకురెడ్డి విందు వేనోళ్ళ గిర్తింతు
వెల్లివిరిసె వాని వితరణమ్ము!"

మరో జంట పెళ్ళిళ్ళు

గూడూరు మైకా వ్యాపారి; కాంగ్రెసు యిను, కాలేజి స్థాపనాది ప్రజోపకార్యాలలో ముందునిలబడి పనిచేసిన సేవాసక్తుడు, మితభాషి శ్రీ ఎ. సుబ్బారెడ్డి కుమారుడు, ఇంజనీరింగ్ పట్టభద్రుడు శ్రీ నరసింహారెడ్డికి; రాపూరుతాలూకా గ్రిడ్డికాడు సర్పంచ్, వ్యవసాయ విశారదుడు శ్రీ పల్లూరు శేషారెడ్డి కుమార్తె సౌభాగ్యవతి గీతకు–

శ్రీ శేషారెడ్డి కుమార్తె సౌభాగ్యవతి చిత్రసేనకు; పాటూరు శ్రీ కాటూరు రామకృష్ణారెడ్డి కుమారుడు ఆయుష్మంతుడు రాజగోపాలరెడ్డికి–

3 తేది నెల్లూరులో శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహాలు జరిగాయి.

బొంబాయి పెళ్ళి

బొంబాయిలో టర్నర్ మారిసన్ కంపెనీ న్యాయసలహాదారుగావున్న సహృదయుడు, స్నేహపాత్రుడు శ్రీ చివుకుల రామయ్య కుమారుడు; అంటే, నెల్లూరు న్యాయవాద రంగంలో పొరపాటు అద్వితీయ స్థానం వహించిన స్వర్గీయ చివుకుల మాలకొండయ్య గారి మనుమడు - చిరంజీవి సూర్యప్రసాద్‌కు; బొంబాయి అడ్వొకేటు శ్రీ ఎం. ఎన్. ఆక్‌గాంకర్ కుమార్తె సౌభాగ్యవతి పుష్పకు 7 తేది బొంబాయిలోనే పరిణయం జరిగింది.

ఇది కుల, ప్రాంతాతీతమైన సంబంధం. ఆదర్శ మార్గాన్ని అనుసరించిన అబ్బాయినే వాళ్ళ; ఆశీర్వదించిన రామయ్య దంపతులనుకూడా మేము అభినందిస్తున్నాము.

సూళ్ళూరుపేట వివాహం

అర్ధశతాబ్దపు నిష్కళంక దేశారాధన జీవితం కలిగినవారు; ఉప్పు సత్యాగ్రహం మొదలు క్విట్ ఇండియా వుద్యమం వరకు కారావాసాన్ని అనుభవించిన స్వాతంత్ర్య యోధుడు; జమీన్ రైతు ప్రియులలోని సూళ్ళూరుపేట తాలూకా వెన్నమాలపాడు వాసి శ్రీ వేనాటి వెంకటరెడ్డి మనుమడు ఆలోకరెడ్డి బి.ఎస్‌సి. కి; నెల్లూరుతాలూకా వెంకటరెడ్డిపాలెం వాసి శ్రీ పాదారెడ్డి చినవెంగారెడ్డి కుమార్తె సౌభాగ్యవతి రాజేశ్వరికి - 5 తేది సూళ్ళూరుపేట చెంగాళమ్మ సాన్నిధ్యంలో పాణిగ్రహణ మహోత్సవం జరిగింది.

కలిచెలపాళెం కళ్యాణం

తాను విద్యావంతుడు కాలేకపోయినా, తన పిల్లలందరికి వున్నత విద్యాప్రాప్తిని కల్పించిన వుత్తమ తండ్రి, కలిచెలపాళెం మిత్రుడు శ్రీ మెట్టు రమణారెడ్డి తన కుమార్తె సౌభాగ్యవతి సుభాషిణి (బి. ఎస్‌సి.) కి; వల్లిపాడు శ్రీ చిన్నప్పరెడ్డి మే

—తరువాయి 11వ పేజిలో

శివా రెడ్డి పద్యాలు

కూనలమ్మ

అమ్మ భానుమూర్తి! ఆపాదమస్తమ్ము
తప్పిపోక కొనకు తిలకమే
నీదు కూనమ్మ నిలువెత్తు బంగారు
బొమ్మ అవనిరంగ నిమ్మవింత!

సిగ్గువీడినావు, పికారువదలావు
పరుపుగదిగినావు పదిమందిలో
వేలుపెట్టిచూపి కాలేజి అమ్మాయి
తీరువాకు, బాగాయేకినావు!

కన్నె వెన్నముద్ద కౌగింట సొమ్మయ్యు
చిన్నదాని పెదవికున్నతీపి,
ఆకమాసినట్లు కాస్తన్నికేకు
పంచిపెట్టినావు పోకలింత

వెళ్ళింతాలంగారమై,
వెళ్ళింతాగంధమిరె కమ్మతేవూలే
చెల్లెమ్మ కూనమ్మకు
యిల్లో వియమ్మేనావి యానేవేమే!

రాగిలాంది పెద్దకలమైంది పూర్వంబు
అందరంబు గ్రామ అంతకంత,
అందువలన రెమ్మ ఆసెన్సైయింతల్లో
బాధపడకు తమ్ము భానుమూర్తి!

డి. కె. డబ్ల్యు కాలేజి

పగలనిపక్షమునందు పరుగెత్తిపోతుంది
పేరుమ్రోగతుంది, పెరగతుంది
ఖ్యాతి, డీ–కె డబ్ల్యుకాలేజి నెల్లూరు
పట్టణానికొక పల్లిలోళ!

చెట్టులాపుతుంది, చెట్టుమాడిస్తుంది,
చదువుసాము నేర్పి సాకతుంది,
కీర్తిదిద్దుతుంది, తిన్నంతపెడుతుంది
మంచిపేరు లేవి మనసువేరు

అనకోముగట్టి మాసుబ్బరత్నమ్మ
బ్రహ్మచారి సైతపైకెన్న
కవిని మొదటబడి కంగారువద్దాను
తిరిగి పున్నగెలం తెల్పుకున్న!

కలువపువ్వులయ్యా కాలేజిస్తూడెంట్లు
దండమూమైన బాందుపోలకు
పట్టభాధలంది ప్రవహించనేర్చియ్యా
గుండెకాయ, వలపుసడ్డిదాయ!

రేగుంటపాడు గరుడసేవ

ఎద్దులపోయినోటి విపులగావించి
యిచట బెంచినా వెన్న తిన్నాయుడు
పాయసమ్ము, వడలు, ప్రతిరోజు సగ్గుల్ని
దండిమంచి, నీకు ఉండపోత!

కట్టుతోరు రింగుకర్పూలు వస్త్రాలు
పొంతుపెంటి సగమ్ము బొట్టు పేటకు
కరమున్నొక్కెనాయు కాస్తసారాప్రాగి
మెరుగులాడినాయి పెరుకోలు!

పెళ్ళిలాఉతారు పెళ్ళుపేరెత్తి
కత్తిలాపుతారు కమ్మగెప్ప
కాని కెగ్గపాటు కమ్మురిద్దుతీరు
శక్తినేరు పరమభక్తులోరే!

సై ఎలక్షన్

పల్లెకాంగ్రెసోడు ప్రతివాడు, నెగ్గాడు
ఎన్నికల్లో, సుమేయేకట్టు
అధికసంఖ్య, మేము ఆసీంచితే
చూడు మాటకాక పుడుకాక!

భక్తి ప్రజలకెల్ల కావాలి పెరెల్లె,
మమతతాస్తి నెపాల మారుచెపితే,
అంతాగానిమాతో ఆమ్యేదిబొయ్యేది
పొంటిలేమ, మాదిపోవునేకాం!

జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు

ఎంతపెద్ద న్యాయము వి రామకోటయ్య
గారు ప్రొఫ్యుళరకు, గవర్నమెంటు
మంచిపిల్లవాడు మామాలు, అలవాటు
యింతబోడు పెల్లాకెంత రాదు!

విశ్వకవి

[3వ పేజీ తరువాయి]

లను, అన్ని మతాలనూ ప్రేమించాడు గనుకనే అన్ని దేశాలవారూ ఆయన్ను అభిమానిస్తున్నారు.

రవీంద్రుని కంఠధ్వని, వేషధారణ, దస్తూరి — అంతా రమణీయంగా, మనోజ్ఞంగా వుండేవట. 'పాటలో ఎన్నో మధుర స్వరాలను విన్నాముగాని, మాట్లాడేప్పుడు అంతటి మధురమైన కంఠం నేనెక్కడా వినలేదు' — అన్నారు గోపాలరెడ్డిగారు. ఠాకూర్ దస్తూరిని అనుకరించాలని ఇప్పటికీ బెంగాలీయులు ప్రయత్నిస్తుంటారట.

గీతాంజలి, నైవేద్య తదితర కావ్యాలన్నీ దైవంతో సంభాషిస్తున్నట్లుంటాయి. ఆయన కేవల కవిమాత్రుడేకాదు; ఆధ్యాత్మిక చింతనాపరుడుకూడా. ఆయన కవిత్వానికి అలంకారమైనదీ కారణం ఆ ఆధ్యాత్మిక చింతనే అని కొందరభిప్రాయపడితే, మరి కొందరు ఆయన ప్రకృతిని సర్వసమగ్రంగా అవగాహనం చేసుకున్నవాడు కావడంవల్ల అంటారు. ఏది ఏమైనా — ఆయన్ను చూస్తుంటే మన ప్రాచీన ఋషులంతా స్మృతిపథంలో మెదులుతారు. ఆయన మరణానంతరం అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ఒక సంతాపతీర్మానం చేస్తూ నెహ్రూజీ 'రవీంద్రుడు మన ప్రాచీన ఋషి సంతతికి చెందినవారా అనిపిస్తుంది' అన్నారు. కాళిదాసు తర్వాత యావద్భారత దేశానికీ సంబంధించిన కవి, నిజమైన జాతీయకవి ఠాకూర్. దేవులపల్లి కృష్ణశాస్త్రిగారన్నట్లు 'రవీంద్రుడు ఈ శతాబ్దంలో జీవించిన కాళిదాసు.'

రవీంద్రుని సంగీత సంపద వంగీయేతరులకు లభ్యమయ్యేదికాదు. ఆయన రెండువేల పాటలు వ్రాశారు. పాటలు వ్రాయడమేకాదు; వాటికి స్వరకల్పనకూడా చేశారు. అది బెంగాలీయులకే తెలుసు. ఆయన గృహం ఒక త్రివేణీ సంగమంగా వుండేది. పలురకాల సంగీత వాయిద్యాలూ వుండేవి. పిఠాపురంనుండి ఒక వైణికుణ్ణి పిలిపించి వీణ నేర్చుకున్నాడట ఆయన.

రవీంద్రుడు సంగీతంలో ఒక ప్రత్యేక సంప్రదాయాన్ని నెలకొల్పాడు. ఇటు కర్ణాటక, అటు హిందూస్థానీ కాని ప్రత్యేక శైలి అది. బెంగాల్‌లో రవీంద్ర సంగీతం నేర్పే పాఠశాలలున్నాయి. నాలుగేసి ఏళ్ళు నేర్పి, పరీక్షలు పెడ్తారు. రవీంద్ర భారతి విశ్వవిద్యాలయం (విశ్వభారతి కాదు) లో రవీంద్ర సాహిత్యం, సంగీతం ప్రత్యేకంగా నేర్పుతారు. బెంగాలీలంటారు — మహాహిష్మతా గంగలోకలిసినా ఫర్వాలేదు; కాని ఒక్క రవీంద్ర సంగీతం మటుకు మాకు వుంటే చాలునని! ఒక్కో వంగీయుడు తాను ఏడు, ఎనిమిది వందల పాటలు నేర్చుకున్నానని సగర్వంగా చెప్తాడు.

కలంపట్టడానికే ప్రేక్షవలసే 70 వపట రవీంద్రుడు కుంచెపట్టి చిత్రలేఖనం నేర్చుకోవడం ప్రారంభించాడు. పదేళ్ళలో మూడువేల చిత్రాలు లిఖించాడు. ప్యారిస్ తదితర నగరాల్లో రవీంద్ర చిత్రప్రదర్శనాలు ఏర్పాటు చేసినప్పుడు, ఆయన ఏ విషయాలనైతే సంగీత సాహిత్యాల్లో చెప్పాలో అవన్నీ ఆచిత్రాలద్వారా అందించాడని అన్నారు.

వంగదేశంలో మెట్రిక్ విద్యార్థికూడా రవీంద్ర సాహిత్యం చదవగలడు. అందుక్కారణం ఆయన రచన అంత సాఫీగా, సంస్కృత పదభూయిష్ఠ రహితంగా, సరళంగా సాగడమే. పెద్ద పెద్ద సమాసాలెక్కడా వినిపించవు; జటిలమైన, కఠినమైన పదాలెక్కడా గుర్తు తగులవు; సమతా, లిరికల్ ఎలిమెంట్ ఆయన సాహిత్యంలో ప్రధానంగా వుంటుంది. ఇవన్నీ గాక రవీంద్రుని ఉత్తరాలే పెద్ద సాహిత్యంగా వుంది.

సంగీత సాహిత్యాలతోపాటు 1926 లో శాంతినికేతనానికి అనుబంధంగా గ్రామాభ్యుదయ కార్యక్రమాలకుగాను రవీంద్రుడు 'శ్రీనికేతన్' స్థాపించాడు.

ఇంత సర్వతోముఖంగా, సర్వకళా సమన్వితంగా విరాజిల్లిన ప్రతిభాశాలి ప్రపంచంలో మరెవరైనా వున్నారా అనిపిస్తుంది; దేవతలు ఆయన్ను తమ అభిమాన పుత్రుడుగా ఎంచుకుని, అన్ని ఆశీర్వచనాలూ ఆయన మీదనే వర్షించారా అనిపిస్తుంది. అందుకే కాబోలు మారిస్‌వైవర్, రాధాకృష్ణన్ వంటి ఉద్దండ మేధావులు శాంతినికేతనంకు వచ్చి, కేంబ్రిడ్జి యూనివర్సిటీ స్నాతకోత్సవం అక్కడ జరిపి, విశ్వకవికి డాక్టరేట్ ఇచ్చి, ఆయన్ను 'The myriad minded genius' అని శ్లాఘించారు.

—ఇది గోపాలరెడ్డిగారు సభ ముందుంచిన రవీంద్ర రేఖాచిత్రం.

పెండ్లిండ్లు
(10వ పేజీ తరువాయి)

గోపాలరెడ్డి కుమారుడు శ్రీ వెంకటరెడ్డి ఎం. ఎ.తో గత 25 తేది అన్నదాన సమాజంలో కళ్యాణం జరిపారు.

పోలీస్ పెండ్లి

జిల్లా పోలీస్ ఆఫీసు హెడ్ గుమాస్తా శ్రీ బెల్లంకొండ లక్ష్మీనారాయణరావు కుమార్తె సౌభాగ్యవతి అన్నపూర్ణకు; కావలి ఎల్. ఐ. సి. బ్రాంచి మేనేజరు శ్రీ ఉప్పు కొండూరు నాగేశ్వరరావుగారి 'సీమంత పుత్రుడు, (అర్థమైందా? — అంటే జ్యేష్ఠ కుమారుడట), స్టేట్ బ్యాంకు ఉద్యోగి శ్రీ వెంకటజనార్దనరావు బి. ఎస్‌సి.కి గత 26 తేది నెల్లూరు శ్రీ అన్నపూర్ణ కళ్యాణ నిలయంలో వివాహం జరిగింది.

అల్లీపురం పెండ్లి

అల్లీపురం స్వస్థానీయుడు, నెల్లూరు నివాసి, స్నేహశీలి శ్రీ బెడి రామచంద్రారెడ్డికుమారుడు చిరంజీవి మధుసూదనరెడ్డికి; అల్లీపురం — శ్రీ పి. చంద్రశేఖరరెడ్డికుమార్తె సౌభాగ్యవతి విజయలక్ష్మికి 3 తేది వధువు యింట పెండ్లి జరిగింది. రామచంద్రారెడ్డిగారి అసంఖ్యాక మిత్ర అభిమాన బృందం పెండ్లికి హాజరైంది.

పంచాంగం

దేశ భేదేన వర్షయోగం

74 మే 11 తేదీ మొదలు 25 తేదీ లోగా వర్షయోగం. భూమి మీద కంటె కొండల మీద అధిక వర్షయోగము కలదు.

అగ్ని కత్తెర

మే 11 తేదీ మధ్యాహ్నం గం. 1–20ని మొదలు 25 తేదీ ఉదయం గం. 10-44 ని వరకు కృత్తిక అగ్ని నక్షత్రకార్తె అయినను కొంచెం చల్లదనము కలిగియున్నది.

వాస్తుకర్మ నిషిద్ధం

మే 11 తేదీ మొదలు 28 తేదీ వరకు, బావ్యు, రాయి, మట్టి, గృహచేవాలయ వాస్తుకర్మలు చేయరాదు.

మే తిథులు

11 శని	పంచమి	రా. 6-59 గం.వ.	
12 ఆది	షష్ఠి	రా. 8-45	,,
13 సోమ	సప్తమి	రా. 10-35	,,
14 మంగళ	అష్టమి	రా. 12-20	,,
15 బుధ	నవమి	రా. 1-52	,,
16 గురు	దశమి	రా. 3-16	,,
17 శుక్ర	ఏకాదశి	రా. 3-56	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

లిష్టరు యింజను

లిష్టరు శిఖర - [illegible] 6 H P. [illegible] యింజను - 4"×3" [illegible] విక్రయించబడును. వివరములకు :-

కె. వెంకటరమణారెడ్డి,
పాలిస్తాకర్డు (ధర్మరాజదేవస్థానం వద్ద సుబేదారు పేట)
మూలాపేట - నెల్లూరు.

St. John's English School (Private)
Subedarpet, Nellore.

We propose to start Matriculation course in the school starting with VI class and possibly VII class in June 1974.

The school is not recognised. Only boys will be admitted in the course. Admissions will be based strictly on merit, decided by an entrance examination to be conducted sometime in the middle of June. parents of Children who wish to get their children admitted in the course may contact the school office for futher information.

—PRINCIPAL

కడప సబ్‌జడ్జివారి కోర్టులో
ఒస్ పి. 174/73

మామిడి చెంచయ్యశెట్టి కంపెని, కెమ్మెకెట్ వై యిద్దరు పార్ట్‌నరు పై. సుబ్బరాయులు —వాది.

కడప నర్కా బాబుసాబ్ పోతివార్యులు:
1. జాతమ్మగారి పెద్దబాలమ్మ 2 నుంకేసుల చిన్నబాలమ్మ 3 గుండ్లూరు చిన్న బాబుసాబ్ —ప్రతివాదులు.

పై నెంబరులోని వాదివద్ద శేటు నర్కా బాబుసాబ్ తీసుకున్న బాకీ మొత్తం రూ. 362-50 లకుగాను వారసులైన ప్రతివాదులపైన పైనెంబరు దావాను దాఖలుచేసియున్నారు. సదరుకేసు 19–6–74 తేదికి 1-వ ప్రతివాదికి నోటీసుకుగాను వాయిదా వున్నది. కాబట్టి 19-6-74 తేదిన 1-వ ప్రతివాది పై కోర్టులో హాజరుకానంతట ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

—కె. పద్మనాభగుప్త, వాది అడ్వకేటు.

చిత్తూరు జిల్లాకోర్టులో
ఓ. పి. నెం. 74/73

యం. ఆదెమ్మ —వాది.
బి. యస్. అబ్దుల్‌గఫూర్, మరొకరు —ప్రతివాదులు.

To
బి. యస్. అబ్దుల్‌గఫూర్ c/o రాజేశ్వరి లారీ సప్లయి ఆఫీసు, ఏలూరు.
W. G. Dist. A. P.

ఇందుమూలముగా నీకు తెలియచేయడమేమంటే పై దావాను 20–6–74 తేది నాటికి నీవు కోర్టుయందు హాజరగుటకుగాను వాయిదావేసియున్నది. కావున నీవు పై కోర్టుయందు 20–6–74 తేది ఉదయం 11 గంటలకు వకీలు మూలముగాగాని, నేరుగాగాని హాజరై నీకు అక్షేపణలున్నయెడల తెలియచేసుకోవచ్చును. అట్లు లేనియెడల నిన్ను యెక్సుపార్టీ చేయుదురు.

—కె. రామయ్యపిళ్లై, వాది అడ్వకేటు.

కోవూరు డి. ము. కోర్టులో

మాలరెడ్డి దశరథరామిరెడ్డి —వాది.
1. పాముంతుల కోదండరామిరెడ్డి వగైరా —ప్రతివాదులు

1. పాముంతుల కోదండరామిరెడ్డి,
2. ఆ. రామమ్మ

వాది యీ నెంబరున జప్తీ ఆస్తికి వేలం షరత్తులు నిర్ణయించమని కోరినందుకు మీకు సేలునోటీసు నిమిత్తం 5–6–74 తేదికి వాయిదా. ఆరోజు పగలు 11 గంటలకు మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

—వి. వి. రమణారెడ్డి, వాదిఅడ్వకేటు.

అమరనాథ్ యాత్ర
మరియు
సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర

75 రోజులు
6-7-74 నెల్లూరు నుండి ప్రయాణము

వివరములకు : ఎ. రాజసింహ, రాజగోపాల్ ట్రావెల్ సర్వీసు
మూలపేట - నెల్లూరు-3.

బాలాజీనగర్‌లో ఇండ్లప్లాట్లు

నెల్లూరు ఎర్రజర్లవు సంతు ప్రక్కన తూర్పు జనురనేం; 4 అడుగులలోనే మంచినీరు; విశాలమైన రోడ్లు-గల ఇండ్లప్లాట్లు అమ్మబడును. కొద్దిప్లాట్లు మాత్రమే వున్నవి.

కొన్నవెంటనే రిజిష్టరుచేసి ఇవ్వబడును. ఎట్టివెన్ని ప్రతిబంధకం ఏమీ లేదు.

వివరాలకు :
బి. కొండారెడ్డి (నిమ్మల వర్క్‌షాపు)
- ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ : 795 లేక 796

మెషినరి, దానిభాగములు
బహిరంగ వేలము

మా బ్యాంకుకు తాకట్టు "ఖదీమ" పెట్టిన ఈ క్రింద వివరించబడిన మిషనరీని, వాని భాగములతోసహా బ్యాంకు బాకీ రాబట్టుకొను నిమిత్తం తే 11—5—1974 ది శనివారం సాయంత్రం 3 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును. వేలము కావలి గ్రామములో మా బ్రాంచి ఆఫీసు ఆవరణలో జరుగును. కావున సదరు మెషినరీని కొనుగోలు చేయదలచినవారు యావన్మంది ఈ వేలములో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

వేలము షరతులు

1) వేలములో వీలున్నంతవరకు మెషినరీ అంతయూ కలిపి అమ్మబడును. [illegible] అవసరమగునయెడల భాగములుగా విడివిడిగా అమ్మబడును.
2) వేలములో పాల్గొనదలచినవారు ముందుగా మా బ్యాంకులో రు 2000/- లు ధరావత్తుగా (Security Deposit) జమ కట్టవలెను. ఆ డిపాజిట్‌కు వడ్డీ యివ్వబడదు. అట్లు జమకట్టినవారు వేలములో పాల్గొనుటకు అర్హులగుదురు. ధరావత్తు సొమ్ము తే 6-5-1974 ది లోపుగా జమకట్టవలెను.
3) వేలములో అమ్మకము ఖరారుచేసినవెంటనే పాటసొమ్ము మొత్తము బ్యాంకువారికి జమకట్టవలెను. అట్లు చెల్లించనియెడల వారు కట్టిన ధరావత్తు సొమ్ము (Security Deposit) తిరిగి యివ్వబడదు.
4) వేలములో సరియైన వెలరానియెడల వేలము ఆపివేయబడును.
5) ఏ కారణము తెలుపకనే వేలము ఆపివేయుటకుగాని, వాయిదా వేయుటకుగాని బ్యాంకు వారికి పూర్తి హక్కు గలదు.
6) వేలము తుది నిర్ణయము బ్యాంకు వారిది మాత్రమే. బ్యాంకు వారి నిర్ణయమును ఆక్షేపించే హక్కు మరి ఎవ్వరికీ లేదు.

వేలములో కొనదలచుకొనువారు ఈ పై షరతులకు మరియు బ్యాంకువారు నిర్ణయించు తదితర షరత్తులకు లోబడి యుండవలెను. తే. 6-5-74 మరియు 7-5-74 దిన 2 గంటలనుండి 4 గంటలలోపల వేలములో కొనదలచినవారు సదరు మెషినరీని చూడవచ్చును.

వేలము వేయబడు మెషినరి వివరములు

1) ఉల్లు డ్రిల్లింగు మిషను- మాడెల్ NW.8
2) ఉల్లు స్టాండు- మాడెల్ ES.3 పై దానికి
3) ఉడ్ కట్టింగు మిషను.
4) జయంట్- జయ హైస్పీడు స్పిండిల్ మౌల్డర్- మాడల్ SM M. సైజ్ టేబులు 36"×33" స్పిండిల్ దయామీటరు వాల్ కట్టర్ 1-1.8" 23" మాక్సిమమ్ కట్టర్ 3 H. P 3 ఫేసు ఎలక్ట్రిక్ మోటారు, స్టార్టర్, స్టాండర్డ్ ఆక్సెసరీస్ మరియు ఒక కట్టర్ బ్లాక్‌తోసహా.
5) 2 H. P. ఇక్విమా మోటారు 960 R. P. M. ఉడ్ కట్టింగ్ మిషను మరియు సర్క్యులర్ ఉపయోగమునకు.
6) ఇక్విమా స్టార్టర్- పుష్ బటన్.
7) కట్టింగు మరియు పాలిషింగ్ మిషను 'నాలుగు కాల్‌కలింగుతో' మోటారు లేదు.

బ్రాంచి మేనేజరు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - కావలి,

కావలి-3-5-74.

శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి దేవస్థానము

జన్నవాడ, కోవూరుతాలూకా, నెల్లూరుజిల్లా.

బ్రహ్మోత్సవ ఆహ్వానము



19-5-74 ఆదివారం నందిసేవ
20-5-74 సోమవారం ఉ. రథోత్సవం

21-5-74 మంగళవారం కళ్యాణము
,, సాయంత్రం తెప్పవుత్సవం

ప్రత్యేక కార్యక్రమములు

18-5-74 రాత్రి గం. 8-00 పైన	ప్రఖ్యాత కథకులు **నాజర్ దళంవారిచే బుర్రకథ**
19-5-74 రాత్రి గం. 9-00 లకు	తరుణఆర్టు థియేటర్సువారిచే అంతా సినిమా నటులు)
	,,శ్రీ కాళహస్తి మహాత్యం" అను గొప్ప నాటకప్రదర్శనం.
20-5-74 రాత్రి గం. 9-00 లకు	**"శ్రీకృష్ణ తులాభారం"** అను నాటకప్రదర్శనము
	కనకం, తిలకం, సత్యవతిల కాంబినేషన్‌తో (అంతా స్త్రీలే)
21-5-74 రాత్రి గం. 9-00 లకు	శ్రీ పంచనాథం & పార్టీచే **'రామభక్త హనుమాన్'** అను గొప్ప నాటకప్రదర్శనం
22-5-74 రాత్రి గం. 8-00 లకు	**,,భరతనాట్య ప్రదర్శనం"**

పాలకవర్గం,

పి. జయరామిరెడ్డి,

డాక్టర్ వై. ఈశ్వరయ్య,

యస్. హరిశ్చంద్రారెడ్డి,
పి. రామలింగారెడ్డి, ..
పి. వాసుదేవన్ ..

ఎల్. దశరథరామిరెడ్డి,
డాక్టర్ పి. సీతారామరావు, ..
బి. వెంకయ్య ..

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.